Reg. No. 1118.
315433
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ✱ ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 28-7-42 ✱ No. 115

రూజ్‌వెల్టు కోరికపై వెండల్‌విల్కి మధ్యవర్తి

బ్రిటను ఇండియాలకు రాజీకుదర్చవలెనని రూజ్‌వెల్టు ఆదేశం

ఇండియా రష్యా చైనాలలో పర్యటన మొనర్చెదరు

లండను, జూలై 28:—

రూజ్‌వెల్టుగారి కోరికపై వెండల్‌విల్కిగారు ఇండియా చైనా రష్యాలలో పర్యటన మొనర్పనున్నారని ఇచ్చట భారతప్రముఖులకు వచ్చిన విశ్వసనీయమగు వార్తలవల్ల తెలియుచున్నది.

ప్రస్తుతము భారతదేశములో చెలరేగనున్న జాతీయాందోళనను అరికట్టి బ్రిటను ఇండియాల మధ్య ఏర్పడిన విభేదములను ఒకవిధముగ పరిష్కరింపవలెనను ఆదేశముతో మహాధ్యక్షులగారు విల్కిని ఇండియాకు పంపుచున్నారని తెలియుచున్నది. భారతదేశములో ఈ సమయమున తీవ్రమగు జాతీయాందోళన వ్యాపించిన మిత్రమండలి రాజ్యము నకు భారతీయులు అండగ నిలిచి తమ విధ్యుక్తధర్మమును నెరవేర్చవలసియున్నదనియు, అంతేకాక తలవని తలంపుగ భారతీయులు అక్షరాజ్యాలవలలో పడిపోయినవారగుదురనియు ఇట్టి విషమపరిణామ మేర్పడకుండుటకై రూజ్‌వెల్టుగారు రిట్లు చేయుచున్నారనియు తెలియుచున్నది.

మైన్ స్వీపర్లు



సముద్రములో శత్రువు నాటినగనులను బ్రిటిష్ మైనుస్వీపర్లు తీసి పైచుటను చూపు దృశ్యము.

రాస్టాఫ్ నవోచర్‌కాస్కులను రష్యావారు ఖాళీచేసిరి

బాటెయిస్కు పట్టువడినట్లు జర్మనుల ప్రకటన

వాల్గా, స్టాలిన్‌గ్రాడ్లవైపు జర్మనుల పురోగమనము

మాస్కో, జూలై 28:—

రాస్టాఫ్, నవోచర్‌కాస్కు పట్టణములను రష్యావారు ఖాళీచేసిరి.

రష్యా అధికార ప్రకటన

ఈ విషయమును తెలుపుచు నేటి అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారులీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

జూలై 27 తేదీన, మన సైనికులు నవోచర్‌కాస్కు, నవోచర్‌కాస్కు ప్రాంతములలో శత్రువుతో పోరాడిరి. ఘోరముగా పోరాడినమీదట మన సైనికులు రాస్టాఫును, నవోచర్‌కాస్కును ఖాళీచేసిరి. ఇతర ప్రాంతములలో యెక్కువ మార్పులు లేవు.

బాటెంట్సు సముద్రములో మన యుద్ధనావలు ఒక శత్రుజలాంతర్గామిని, 10 వేల టన్నుల శత్రు రవాణానావను ముంచెను.

బెటెయిస్కు పట్టుకొన్నట్లు జర్మనుల ప్రకటన

లండను, జూలై 27:—

రాస్టాఫ్ దక్షిణమున 'బలీయదుర్గమగు' బెటెయిస్కు పట్టణమును ముట్టడించి పట్టుకొంటిమని అఫిషియల్ జర్మను న్యూస్ ఏజన్సీ తెలుపుచున్నది.

బెటెయిస్కు రాస్టాఫ్ దక్షిణమున పదిమైళ్ల దూరమున నున్నదనియు, ఈ వార్త నిజమగునో, జర్మనులు డాన్‌నది దాటి రాస్టాఫ్ దక్షిణముగా చాల ముందుకు జెల్లిరని తలపవలెననియు లండనులో ననుచున్నారు.

డాన్ డెల్టాను జర్మనులు దాటిరి

లండన్, జూలై 27:—

అక్షరాజ్యముల సేనలు 40 మైళ్ళ వెడల్పుగల డాన్ డెల్టాదాటినవి దక్షిణతీరమునకు చేరుకొనిరని నేడు లయన్సు రేడియో ప్రకటించెను.

వాల్గా, స్టాలిన్‌గ్రాడ్లవైపు జర్మనుల పురోగమనము

మాస్కో, జూలై 27:—

గత వారము యుద్ధములో జర్మనులు వాల్గా, స్టాలిన్‌గ్రాడువైపుగా కొంత మేరకు నెట్టుకొని పోగలిగిరని యుద్ధరంగమునుండి సోవియటు అధికారులు పంపిన ఒక వార్తవలన సూచనగా తెలియుచున్నది.

వరోనెజ్ వద్ద సోవియటు సైనికుల పోటు

మాస్కో, జూలై 27:—

సోమవారము ఉదయము యుద్ధరంగమునుండి ఈ క్రిందివార్త వచ్చినది. ఈ వార్తనే మాస్కో రేడియో ఉల్లేఖించెను:—

వరోనెజ్ ప్రాంతమున ఆగకుండ యుద్ధము సాగుచున్నది. ఇచ్చట సోవియటు సైనికులు శత్రువును డాన్‌నది పశ్చిమతీరమునకు నెట్టివేయుచున్నారు. జర్మనులకు విశేషనష్టము కలుగుచున్నది.

పురోగమనము కాలక్రమ పట్టికకు వెనక పడినది

మిల్లరోవోనుండి దక్షిణముగా నవోచర్‌కాస్కు, రాస్టాఫ్‌ల వైపుగా జర్మనులు త్వరత్వరగా ముందుకు నెట్టుకొని పోగలిగిరి గాని, ఇతర ప్రాంతములలో జర్మనుల పురోగమనము, వారి కాలక్రమపట్టికకు వెనుకపడియున్నది. జర్మనులకు నష్టములు అపరిమితమైనను, రష్యావారి నష్టములు స్వల్పముకావు. వరోనెజ్ వద్ద సోవియటు సైనికులు డాన్ పశ్చిమతీరమునకు మరి కొంత వంతెనలు కట్టుకొనగలిగిరి. ఉత్తరపార్శ్వమునగూడ రష్యావారు జర్మనులను అపగలిగిరి. డాన్‌నది తూర్పున పశ్చిమమునగూడ

(4-వ పేజీచూడుడు)



హాంబర్గుపై భీషణమగు దాడి

జర్మను సబ్మరైను నిర్మాణకేంద్రము నాజీలు నష్టం ఒప్పుకొనుట

లండను, జూలై 27:—

సోమవారం వెలువడిన విమానమంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

నిన్నరాత్రి ఎక్కువసంఖ్య బాంబరువిమానాలు జర్మనీలో సబ్మరైను నిర్మాణకేంద్రమును, అన్నిటికంటె పెద్దదేవున్నసగు హాంబర్గుపై దెబ్బతీసెను. వాతావరణము బాగా నుండెను. ఇప్పటికి తెలిసిన వార్తలవల్ల యీ దాడి అత్యంత జయప్రదముగా జరిగినట్లు తెలుస్తున్నది. పల్లపుదేశాలలోని విమానాశ్రయాలు కూడా బాంబు చేయబడెను. ఈ చర్యలకై వెళ్లిన వాటిలో 29 బాంబర్లు కన్పించుటలేదు.

కోస్టారక్షణవిమానాలు తమ కేమీ నష్టం లేకుండా ప్రిజియన్ దీవులకు ఆవలగా శత్రు నావలను యీ రాత్రి బాంబుచేసెను. జర్మనీపై సహస్ర విమానదాడులు జరిగిన తరువాత యిప్పుడు హాంబర్గుమీద జరిగిన దాడి అత్యంత దారుణమైనదిగా నుండెను. జర్మనులు బ్రిటనుపై తమ దాడులలో ఉపయోగించిన విమానాలసంఖ్యకంటె ఎక్కువ సంఖ్యగ యిందు పాల్గొనెను. జర్మనీ బ్రిటనుమీదికి 500 విమానాలకంటె యెక్కువగా యెన్నటికి పంపియుండలేదు.

హాంబర్గు దాడినష్టమును జర్మనులుకూడా ఒప్పుకొనుచున్నారు.

యుద్ధక్రమము

పార్లమెంటులో ప్రధాని ప్రకటన యుండదు

లండన్, జూలై 27:—

పార్లమెంటుసభ వేసవి విరామమునకు వాయిదా వేయబడుటకు ముందు ప్రధాని యుద్ధమును విమర్శిస్తూ ఏలాటి ప్రకటన గావింప నుద్దేశించి యున్నట్లు లేదని యీవాళ రాత్రి అధికారకర్తృత్వ తెలుపబడెను.

చెంగ్షీనును చైనీయులు మళ్లీ ఖాళీచేసిరి

చెకియాంగ్ కియాంగ్సీ రైల్వేలో పోరాటం సాగుచున్నది

చుంకింగ్, జూలై 27:—

చెకియాంగ్ కియాంగ్సీ రాష్ట్రములలో చిల్లర పోరాటములు మాత్రమే జరుగుచున్నవనియు, చెకియాంగు రాష్ట్రంలో నింగ్పోకు నైరుతిగా గల చెంగ్షీనును చైనీయులు తిరిగి ఖాళీచేసినట్లును చైనీయ అధికారప్రకటన తెలుపుచున్నది.

కియాంగ్సీ ముఖ్యపట్టణమగు నాంచాంగు కు పశ్చిమార్పుగా 100 మైళ్లదూరమున యింగ్టాన్ పరిసరముగా చెకియాంగు కియాంగ్సీ రైల్వేమీద యింకా పోరాటం సాగుచున్నది.

సమాధాన మార్గము

బ్రిటనుకు సర్ సప్రూ సూచనలు

సత్యాగ్రహము విరమించవలెను

గాంధి, జిన్నా, సవర్కరు సమావేశావసరము

బొంబయి, జూలై 28:—

సర్ తేజబహదూరు సప్రూగారు హరిజనులకు ఆరు ఇండియాకు ఒక లేఖ వ్రాయుచు తూ బ్రిటిషు ప్రభుత్వము, ముఖ్యముగా అమెరికాగారు భారతదేశ వ్యవహారాలలో సక్రమముగా ప్రవర్తించలేదని విమర్శించి బాధిత దేశమాత్రం పనుదీయటం లేదనియు, అయినా యీ సమయంలో వాగ్దాన తీర్మానాల నాచరణలో జెట్టలంబల్ల మహా ప్రమాదం సంభవిస్తున్నదని స్పష్టంగా చెప్పకతప్పదనియు, యీ సమయములో వివిధపక్షములతో మధ్యగల విభేదముల బోగొట్టు కొని ఒకటిగా పని చేయవలసిన అవసరము గలదనియు తెలుపుచున్నారు. క్షీరానున్న ఉపద్రవము నెదుర్కొనుటకు తాము నమ్మిన సూచనలను యీ క్రింది విధముగా తెల్పుచున్నారు.

సంవత్సరంలోగా స్వపరిపాలన

1. యుద్ధము ముగిసిన ఒక సంవత్సరములోగా భారతదేశమునకు సంపూర్ణ స్వపరిపాలనము లభించునని బ్రిటిషు ప్రభుత్వము స్పష్టముగా నొక ప్రకటనజేసి క్రిప్సు ప్రకటన నుపసంహరించుకొనుటతో నేర్పడిన ప్రతికూల భావమును తొలగించవలెను. ఈవిషయములో అస్పష్టపదప్రయోగము చాల ఉపద్రవకరము.

2. ఈలోగా అన్ని విషయములలోను సైన్యాయి తన కాన్సిలు సమిష్టి సలహానే అనుసరించునని ప్రకటించవలెను. అయితే శత్రువు నుండి భారతదేశమును రక్షించే విషయములో భారత ప్రభుత్వమును, బ్రిటిషు ప్రభుత్వము యేకముగా నొకే ఆలోచనతో నడుచుకోవచ్చును. ప్రస్తుత భారత శాసనమువలన కాన్సిలు ప్రతిబంధకములు గలవనియు, శాసన నిర్మాణము గావలెననియు చిలుకపలుకులు పలికినందువల్ల యిక లాభములేదు. ధర్మబలమును ఆచారమును ముఖ్యముగాని ప్రభుత్వశాసనమును చక్కగా నడుపవచ్చును. అట్లుగాకున్న ఉపద్రవ పరిస్థితి నెదుర్కొనుట కష్టము. ఆ ధర్మబలము ముందుకురావలెను. త్వరలోనే ఆచారములు కట్టెన్నట్లు ఫుట్టునట్లు చేయవలెను.

(2-వ పేజీ చూడుడు)

రెండోరంగం ఎప్పుడు?

రష్యా ప్రజలలో తీవ్రాందోళన

విజయసంపాదనకు అవసరమగు అంశములగూర్చి సూచనలు

మాస్కో, జూలై 27:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

సోవియట్ రష్యా ఇంతకాలమువరకు నాజీ శత్రువును అరికట్టుచూ కొంతవరకు కాలయాపనయుద్ధమును స్థిరసంకల్పంతో చేయుచుండెను. కాని సోవియట్ రష్యా ప్రభుత్వముయొక్క అసలైన పెద్ద యుద్ధయంత్రమేదో ఇంకను బయల్దేరవలేదు. వరోనెజ్ వద్ద రష్యనులు చాలా మొండి పట్టుపట్టుతో నిలువబడి పోరాడుచున్నారు. అనటి పోరాటములో రష్యనులే బలవంతులుగా నున్నారు. అదటి రష్యను పోరాటమింకను తగినంత సమర్థముగా సాగకున్నను ఆ రంగములో జరిగే పోరాటము చాలా ముఖ్యమైనదే.

రాస్టావ్

రాస్టావుకు ప్రమాదంఎక్కువగానేఉన్నది. డాన్‌నది క్రిందిభాగములో 300 మైళ్ల ప్రాంతంలో శత్రువు ఆనదిని దాటకుండా నివారించుట కష్టముగానున్నది. డాన్‌నదిని జర్మనులు దాటుట చాలా ప్రమాదకరముగానే తోచుచున్నదని రష్యను పత్రికలు వ్రాయుచున్నవి. డాన్‌నదిని జర్మనులు దాటడం, రాస్టావు శత్రువులపరం కావడం ఈ రెండున్ను రష్యాదేశరక్షణకు చాలా చిక్కులను కల్పించగలవు. వందలకొలదిగ, వేలకొలది రష్యనుగ్రామాలు శత్రువులచే చిక్కగలవనే విషయం తెలుసుకొనుటవల్లనే రష్యనులకు ఉద్రేకము కలుగుచుండెను. కాని, రష్యనులు చెక్కుచెదరని ధైర్యంతో పోరాడుటకు కృతనిశ్చయులై యున్నారు. రష్యను పత్రికలు ద్వితీయరంగము విషయమై ప్రస్తావించుటమానివేసెను. కాని రష్యాలోని జనసామాన్యము మాత్రము ద్వితీయరంగము మిత్రరాజ్యాలవారిచే ఎప్పుడు ఆరంభింపబడునని అడుగుచున్నారు.

ద్వితీయరంగమునకై బ్రిటిషుపత్రికల ఆందోళన

లండను, జూలై 27:—

డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక యిట్లు వ్రాసెను:—

ద్వితీయరంగమును ప్రారంభించుటనను నిర్వివాదము. ద్వితీయరంగమును ఉపక్రమించుటకు ఇంకా సందేహంగాని, ఆస్త్రి

(2-వ పేజీ చూడుడు)

ఈదగ్గు చాలాస్వల్ప మైనదండీ, డాక్టరుగారూ!

కొద్ది దిగాకనుపించు దగ్గుగాని లేక పడిసెముగాని తుదకు ఎట్టిప్రమాద స్థితికి తెచ్చునో నీవు చెప్పలేవు. అలస్యము చేయకవానికి సిరోలిన్ 'రోచ్' వాడుము.

సిరోలిన్ 'రోచ్'

పెద్దవారికి, పిల్లలకుగూడా సంభవించు శ్వాసకోశముల జబ్బులకు క్షేమకరమగు టానిక్కు.

అట్లాంటికులో నౌకానష్టం

కొంతవరకు తగ్గినది

నావలకు బదులు విమానాలవసరమని అమెరికను సెనేటులో సూచన

లండను, జూలై 27:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లువ్రాయుచున్నాడు:—

"అట్లాంటికు మహాసముద్ర ఉత్తరభాగమున పడమట అమెరికా సంయుక్తరాష్ట్రములకోస్తాదగ్గరను, తూర్పున బ్రిటను పశ్చిమకోస్తాదగ్గరను బ్రిటిషు అమెరికను నావల ముంపు తగ్గిపోయింది. ఇచ్చట మిత్రమండలి యుద్ధనావల విమానముల సంఘాలు ఎక్కువగుటవల్ల జర్మను జలాంతర్గాములు ఉత్తర అట్లాంటికు సముద్రముయొక్క మధ్యభాగమునకు పోయి, అచ్చట నావలను ముంచుచున్నవి. తూర్పు పడమర భాగములలో మునుగు నావల సంఖ్యలో తగ్గుదల, మధ్యభాగములో మునుగు నావల సంఖ్య హెచ్చుదలకన్న ఎక్కువయగుటవల్ల మొత్తంమీద పరిస్థితులు మిత్రమండలి కనుకూలముగా నున్నవని చెప్పవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రములనుండియు కెనడానుండియు బయలుదేరు నావలకు అమెరికనులు బ్రిటిషువారితో కలసి మంచిస్థితియుద్ధనావల రక్షణ ఏర్పాటుచేయుటచేత ఇచ్చట కోస్తాదగ్గర మంచిఫలితము కలిగినది.

నాజీ సబ్మరైనులు మెక్సికోకోస్తాకు పోవుట

ఇచ్చట తమ ఆటలు సాగక జర్మను జలాంతర్గాములు దక్షిణమున కేంద్ర అమెరికాలో మెక్సికో కోస్తాదగ్గరను కరిబియను సముద్రములోను ఎక్కువగా విజృంభించుచున్నవి.

కాబట్టి ఉత్తర అట్లాంటిక్ పశ్చిమభాగముయొక్క దక్షిణభాగములో మాత్రమును ఉత్తర అట్లాంటికు మహాసముద్రములోపల మధ్యభాగములోను జర్మను జలాంతర్గాముల ఉపద్రవము హెచ్చినట్లు పైన చెప్పిన సంగతులను బట్టి తెలిసికొనవచ్చును.

యుద్ధనావల రక్షణగల నావలను అటకాయించుటకు జర్మను జలాంతర్గాములు చాలా జంకుచున్నవి. ఈ యుద్ధనావల సంఖ్య తక్కువైనప్పటికిని అవి అనేకరకములకు చెందిననుటచేత వివిధ సామర్థ్యముతో పనిచేయుచున్నవి.

తూర్పు అట్లాంటికులో

తూర్పుభాగమున బ్రిటను పశ్చిమకోస్తాదగ్గర నావలను ముంచుటకు వచ్చు జర్మను విమానములకు బ్రిటిషు కోస్తావిమానములు సరియైనరీతిగా బుద్ధిచెప్పి జెఱపు పుట్టించెను. అప్పటినుంచి వాటి ప్రతాపము తగ్గినది. ఇచ్చట జర్మను జలాంతర్గాములవల్ల అపాయము కలుగుచున్నదిగాని ఇదివరకువలె యెక్కువగాలేదు.

మిత్రమండలి పశ్చిమసముద్రములలో పోరాటమును యెంతో నష్టమునకైనను ఓర్చి పట్టుదలతో కొనసాగించుచునే యున్నది. జర్మను యుద్ధనావలను ధిక్కరించి సప్లయి నావలను సైనికులను జేరవేయునావలను సముద్రములో నడిపించుచునే యున్నది. ఇంతవరకు ఎంతనష్టమునకు గురియైనను మిత్రమండలి కొన్ని చరిత్రాత్మకమగు నౌకావిజయములను చూరగొని శత్రువును నష్టపరచక పోలేదు.

అమెరికను సెనేటులో తీర్మానం

[వాషింగటన్, జులయి 27:—

అమెరికా సంయుక్తరాష్ట్ర సెనేటు సభలో ప్రభుత్వపక్షసభ్యుడగు లీ జాన్సను గార్లు ఒక ముఖ్యమైన తీర్మానమును ప్రవేశపెట్టిరి. నౌకానష్టము ఎక్కువగా నున్నదిగనుకను, శత్రువు ముంచుచున్న నావలకన్న ఎక్కువ నావలను నిర్మింపబూనుట ఫలప్రదము నిశ్చేయయుతము కాదు గనుకను, సప్లయిలను సైనికులను అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి మిత్రదేశములకు తరలవేయుటకు తగిన పెద్దవిమానములను సంగూరుచేయుటకు పెద్దయెత్తున పంటనే పూనుకొనుట అవసరమని. ఈ తీర్మానము ప్రభుత్వమునకు సలహా యిచ్చుచున్నది.

నావలపై సప్లయిలు రాకపోకలుండ నిరోధించుటకుగాను అమెరికా సంయుక్త రాష్ట్రముల తీరమువద్దకు జర్మనులు జలాంతర్గాములను పంపిరి. విమానములపైన సప్లయిలు పంపుచో జర్మను జలాంతర్గాములు ఏమియు చేయలేవనియు కృతానష్టముండదనియు తీర్మానస్ఫూర్తి.

నోటీసు

నర్సాపురం అడిషనల్ సబుకోర్టులో
O. S. 51/1941

వాది:—గాదె సుబ్బయ్య.

ప్రతివాదులు:—1. మాదుగుల పద్మనాభ శాస్త్రి, 2. యీ రామయ్యశాస్త్రి, 3. యీ సుబ్బారావు, 4. యీ పురుషోత్తమరావు, 3, 4 ప్రతివాదులు మైనర్లయినందున గార్డియన్ తల్లి సంకటసుబ్బమ్మ. 5. పోమంచి విశ్వనాథశాస్త్రి.

పై నెంబరు దావాలో 5 దన ప్రతివాది అయిన పోమంచి విశ్వనాథశాస్త్రి దావా వాయిదా తేదీ అయిన 18-8-42 వ తేదీని నర్సాపురం అడిషనల్ సబ్‌కోర్టులో హాజరై తన ఆక్షేపణలను తెలియపరచకోవలెను. లేనియెడల 5 వ ప్రతివాది పరోక్షమందు దావా మందు గ్రంథము జరుపబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

నర్సాపురం 27-7-42 } కళ్ళా సత్యనారాయణ, బి.ఏ.బి.యల్., వాది వకీలు.

హెచ్చరిక

సమస్తమయినవారికి యిందుమూలముగా తెలియజేయడమేమనగా రేపల్లె తాలూకా పెదపులివర్రు కాపురస్థులు కొత్త పాపయ్య యితని అవిభక్తతనయులు 1. సత్యనారాయణ, 2. కనకసుందరశాస్త్రి. 3. కృష్ణమూర్తిగార్లలో కనకసుందరశాస్త్రి అనేవానికి నా కుమార్తె చి॥ సౌ॥ సీతారామమ్మను యిచ్చి హిందూ ధర్మశాస్త్రరీత్యా వివాహము జరిగియున్నది. దరిమిలా సుమారు ఒక సంవత్సరంక్రిందట సదరు సీతారామమ్మను వారియింటికి కాపురమునకు పంపునప్పుడు నాతాలూకు సుమారు వెయ్యి రూపాయలు కిమ్మతుగల బంగారునగలతో సహా పంపించియుండినంతలో నా విరోధుల ప్రోత్సాహముతో అక్రమమునకు లోనై అమెను చాలా హింసలుపెట్టి ప్రమాదకరమైన దెబ్బలు కొట్టి సదరు వెయ్యిరూపాయల నగలన్నూ సుమారు రెండువందల రూపాయల కిమ్మతుగల పట్టుచీరెలు వగైరాన్నూ అపహరించి ఆమెకు అన్నపానాదులకములు లేకుండా కష్టములు పెట్టినంతలో నాకు తెలిసి పిల్లను నాయింటికి తీసుకొనివచ్చిన దరిమిలా పైవారలు వారి కుటుంబ యావత్తు స్థిరచరాస్తులు అన్యాక్రాంతము చేయదలచినట్లున్నూ సదరు సీతారామమ్మకు అన్నవస్త్రములకు ఆస్తిలేకుండా చేయదలచినట్లు తెలియపరచిరి. గనుక పైవారలు ఎవరికి ఏవిధములైనవారి స్థిరచరాస్తులు పరాధీనములు చేసినను అవి అన్నియు చెల్లనేవనిన్నీ సదరు విక్రయములు చెల్లకపోవుటయేగాక మాకు కల్గు నష్టకష్టములకు వారలే బాధ్యులనుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

చీరాల, 26-7-1942. } వేమూరి కామయ్య, పాపరాజుతోట, చీరాల.

అసమానమైన



రేడియం ఎమరీ తగినగ్రేడెడ్ గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40. 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ లైసుచిల్లులు, పిండి మరలు, ఎమరీ పేపరు, ఎమరీగుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ పిల్లు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు, గోరి బిడ్ మార్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దిగువకొటేషను దొరకును.

సౌత్ ఇండియా కార్బొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎండూరి వీరయ్యవీధి, బెజవాడ.

చ్యవనప్రాసలేహ్యం 4. తుయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొదలైనవాటికి ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అందు కోరి, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ
1942 సం॥ జూలై 29 బుధవారం
బు॥ త్వ రా 9-17 ఉ రా 9-36 వర్జ్యం రా 4-35 ము.
బ॥ తృతీయ జూలై 30 గురువారం
బు॥ త్వ రా 7-47 శత రా 8-53 వర్జ్యం లేదు ఉ 6-8 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 28 తేది
మంగళవారము

ఆంధ్రులు - ఒరిస్సా

గంజాం—కోరాపుట్టిప్రాంతములందలి ఆంధ్రులు తమ కష్టములు వెల్లడించి, వానిని తొలగించుటకు ఆందోళనను సాగించుకొనుటకు గాను, ప్రాంతికమహాసభను ప్రారంభించినందుల కభినందింపవలసియున్నది. ఈ ప్రాంతములయందత్యధిక సంఖ్యాకులు ఆంధ్రులైయున్ననుగూడ, బ్రిటిషు ప్రభుత్వమువారు వీనిని బలవంతముగా ఆంధ్రదేశమునుండి విడదీసి ఒరిస్సా రాష్ట్రమున గల్పిరి. ఆంధ్రప్రాంతములను, ఒరిస్సాయందు చేర్చుట అన్యాయమగుటయె గాక, "ఉరియా—ఆంధ్రజాతుల మధ్య విద్వేషముల నధికమొనర్చి, కలహాంకురముల నాటునని", ఒరిస్సా కమిటీ అధ్యక్షులైన ఓడెనలు గారు తీవ్రముగ ఖండించియుండిరి. ఒరిస్సాకు పెద్దపట్టణములు లేవనియు, ఈ ప్రాంతములు లేనిదో, రాష్ట్రము ఆర్థికముగ సౌష్ఠవముగ నుండదనియు దప్ప, బ్రిటిషు ప్రభుత్వము వారీ నిర్ణయమునకు మరెట్టికారణము దెలుపలేదు. అధ్యక్షులగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు నుడివినటుల "ఆంధ్రరాష్ట్రనిర్మాణము దూరమైనను ఓర్పుచెంది యుండవచ్చునుగాని, ఆంధ్రరాష్ట్ర మీ విధముగ తుత్తునియలు గావింపబడుచున్నపుడు ఓపికపట్టి యుండుటకు వీలులేదు." అందుచే ఆంధ్రదేశమునుండి వేరుచేయబడిన ప్రాంతములను తిరిగి స్వదేశమున చేర్చుటకుద్దేశింపబడు ఆందోళనను, ఆంధ్రదేశ మంతయు ఏకగ్రీవముగ బలపరుచుననుటకు సందియము లేదు.

ప్రస్తుతము ఒరిస్సాలో ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయములను గురించి, ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ॥ సత్యనారాయణగారు విపులముగ వివరించిరి. తీర్మానము లందును అవి వివరింపబడి ప్రభుత్వ ధర్మము తెలుపబడినది. వానిని గాంచినచో ఆప్రాంతమునందలి "తెలుగువారి నందరిని ఓడ్రులుగా చేయజూచిన విశ్వప్రయత్నము జరుగుచున్నదా"ను విషయమునం దెట్టి ఆతిశయోక్తియు గనుపింపదు. "కామిస్టైల్" పట్టి పోటువున్నదే గాని ఆప్రాంతమునందలి ఆంధ్రులకుఅచట ఉద్యోగములకు సగుట లేదుఓడ్రులైనవారెట్టి సర్టిఫికేటును అక్కర లేదు. తెలుగునందు విద్యాబోధన పాఠశాలలు లేవు. తెలుగుపిల్లలు ఓడ్రపాఠశాలలో చదువుకొనవలసిన దుర్గతి ఏర్పడినది. న్యాయస్థానములలో తెలుగుభాషకు ప్రాముఖ్యత లేదు. తుదకురిజిస్ట్రేషనుఆఫీసులలో తెలుగులో వ్రాయబడిన దస్తావేజులనురిజిస్టరు చేయుటకుగూడ నిరాకరించుచున్నారు. ఈ ప్రాంతములందలి ఆంధ్రులు స్వదేశములలోనే విదేశీయులుగ నోనర్పబడిరి. ఇట్టి నిర్బంధములవలన తెలుగుభాష, తెలుగు విజ్ఞానము క్రమముగా నశించి, తెలుగువారందరు ఓడ్రులై పోవక తప్పని పరిస్థితు లేర్పడును. ఇట్టి నిర్బంధములను తొలగించి అల్పసంఖ్యాకుల భాషావిజ్ఞానములకు రక్షణయొసగుట ఒరిస్సా ప్రభుత్వమువారి కనీస ధర్మము.

శ్రీ రామచంద్రారెడ్డిగారి సందర్భమున, ఆంధ్రరాష్ట్ర మింతవరకును సిద్ధింపక పోవుటకు కారణముల పేర్కొనుచు, కాంగ్రెసువైననే నేరమును వేయు అభిలాషను అణచుకొనజాలకపోవుట శోచనీయము. ఇంచుక పరిశీలించినచో, వారి ఆరోపణ లన్నియు నిరాధారమైనవని తెలియవచ్చును. ఆంధ్రరాష్ట్ర సంపాదనస్వామ్య మంతయును తమ ఒక్కరిదే నని ఆంధ్రరాష్ట్రము నందలి కాంగ్రెసువాదులెపుడును భావించియుండలేదు. కాంగ్రెసు తీవ్రరాజకీయముల ప్రవేశించుటకు ప్రారంభించినతోడనే, ఆంధ్రదేశమునందలి కాంగ్రెసు నాయకులు, ఆంధ్ర రాష్ట్రోద్యమమును, తమ పాక్షికరాజకీయముల నుండి వేరుచేసిరి. అందుచేతనే, ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభయు, ఆంధ్రమహాసభయు ఇన్ని సంవత్సరములుగ వేర్వేరుగ జరుపబడుచున్నవి. ఆంధ్రమహాసభయందు అన్ని పక్షములవారును సరిసమానముగ పాల్గొనునటు లొనర్చి, ప్రత్యేక రాష్ట్రోద్యమమును మహాసభ కప్పగించిరి. ఆ మహాసభ కప్పటినుండియు అధ్యక్షత వహించిన వారిలో చాలమంది కాంగ్రెసేతరులు. అయినను జస్టిసుపక్షమువంటి ఇతరరాజకీయపక్షములవారు ముందునకువచ్చి, రాష్ట్రోద్యమమున చురుకుగ పాల్గొనని వో కాంగ్రెసువాదు లేమిచేయగలరు? వీరుగాని, ఆంధ్రదేశమునందలి జమీందారులుగాని రాష్ట్రసాధనకు కంకణము కట్టుకొని ముందునకు వచ్చుచో వలదని యెవరైన ఆక్షేపించిరా? ఒరిస్సారాష్ట్రనిర్మాణమునం దచటి జమీందారులును ఇతరపక్షములవారును గూడ కలసి కృషి సల్పుటవలనగదా తుదకు వారి కారాష్ట్రము సిద్ధించినది? ఈ సందర్భమున, జరిగిపోయిన దానిని గురించి, నిందించుటగాని నేరమును పంచిపెట్టుటగాని మా యుద్దేశము గాదు. శ్రీ రామచంద్రా రెడ్డిగారి విమర్శల పురస్కరించుకొని, ఇకమీదనైనను దేశమం దన్నిపక్షములందలి ఆంధ్రప్రముఖులును, ఆంధ్రజాతి యాభ్యున్నతికి సంబంధించిన సమష్టిసమస్యలను, ఒకే పక్షమువారి బాధ్యత యని త్రోసివేయక, తాముగూడ పూనుకొని కలసి పని చేయుటకు గడంగునెడల, నెంతయు సంతసించెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

పత్రికా తీర్మానాన్ని అర్థం చేసుకోకుండా విరుద్ధప్రచారం సాగించే పత్రికలుగానీ, విపరీతవ్యాఖ్యానాలు చేసేవ్యక్తులుగానీ బ్రిటను, అమెరికాదేశాల్లో అనేకులు బయలుదేరారు. ఈ ప్రచారం అజ్ఞానజనితం కావచ్చు. లేదా, అసేకదేశాల్లోలతగబడి పరులమీద ప్రభుత్వం చులాయిస్తున్న హేతువులు బట్టి సామ్రాజ్యతత్వం తమ నరాల్లో జీర్ణించిపోయి, ఉన్మాదులుగా అనుభవంలో వున్న ఇండియాను ఇప్పుడు చేతులారా వదలు కోటానికి చిత్తం పొల్లక పోవచ్చు.

* * *

హిందూదేశపరిస్థితు లెరగనట్టి భారతజాతీయతాశీలురును గ్రహించలేనట్టి బ్రిటిషు, అమెరికను పౌరులూ, పత్రికలూ ప్రదర్శించే అజ్ఞానాన్నిగాని, సంకుచిత స్వభావాన్నిగాని మనం అర్థం చేసుకోనూవచ్చు, అందుకు వారిని క్షమించనూ వచ్చు. కాని భారతదేశానికి పరమమిత్రుడనని నొప్పుకుంటూ, భారతజాతీయ వాంఛితాలెట్టివో స్వయంగా గ్రహించగలిగిన సర్ స్టాఫర్డ్ క్రిప్సువంటి బ్రిటిషు రాజ్యాంగవేత్త బుద్ధిపూర్వకంగా కాంగ్రెసు పైఖరికి అపార్థాలు కల్పించడం ఎంత మాత్రం క్షమార్హం కాదు.

* * *

భారత స్వాతంత్ర్యోద్యమాన్ని నిరోధించటానికి అమెరికనుల సహాయ సానుభూతులను అర్థిస్తూ సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు మున్న రేడియోద్వారా ప్రసంగించారు. ఈ ప్రసంగంలో క్రిప్సుగారు తాను భారతీయులకు బాంధవుడ నని, భారత స్వాతంత్ర్యం కొరకు ఇదివరకంతా తా నెంతో పాటుబడినవాడ నని ప్రకటించుకున్నారు. క్రిప్సుగారు పార్లమెంట్లులో ఏ పక్షానికీ చెందక, ప్రభుత్వంలో చేరక, స్వతంత్రుడై వుండినంతకాలం భారత ప్రజా శేషులపట్ల సద్భావం కలిగి వుండవచ్చు కాని, బ్రిటిషు ప్రభుత్వంలో తామూ కొక అంగంగా చేరిపోయింతర్వాత వారి భావాల్లోనూ, దృక్పథంలోనూ వారికే తెలియని మార్పు వచ్చివుండవచ్చు. కాదామరి?

కమలములు నీటబాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలినభంగిన్
తమ తమ సెలవులు తప్పిన
తమ మిత్రులు శత్రులౌట తథ్యముసుమతీ

* * *

యుద్ధం ముగియటంతోటే భారతీయులకు యిష్టంలేచ్చిన రాజ్యాంగాన్ని నిర్మించుకోటానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వాగ్దానం చేశామని క్రిప్సుగారు అన్నారు. క్రిప్సు రాయబారాల్లో కాంగ్రెసువారు వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరలేదు. యుద్ధానంతరం స్థాపించబడగల స్వాతంత్ర్యానికి ఇప్పుడు పునాది వేయమన్నారు. భారతీయులు మిత్రరాజ్యాలవారి విజయాన్నే ఆశిస్తున్నారు కాబట్టి యుద్ధంలో బ్రిటిషువారికి సంపూర్ణంగా తోడ్పడేందుకు కూడా జాతీయప్రభుత్వం అవసరమన్నారు.

* * *

అందుకు బ్రిటిషు ప్రభుత్వం వారిస్తామన్న దేమిటి? 'రాజప్రతినిధి సభలో భారతీయులను నియమిస్తాము సరిపాలనంతా మీరే సాగించండి దేశరక్షణ మాత్రం మా చేతుల్లో వుంచుకొంటాం!' దేశరక్షణ మినహాయిస్తే యుద్ధసమయంలో సరిపాలనను ప్రజాయత్తం చేస్తేఎంత, చెయ్యకపోతే ఎంత? జాతీయప్రభుత్వం అనేదాన్ని మాటవరసకైనా క్రిప్సుగారు రంగీకరించలేదు. కార్యనిర్వాహక సభ్యుల సమష్టి నిర్ణయాలను రాజప్రతినిధి అంగీకరించాలనే సంప్రదాయాన్నిగూడ క్రిప్సుగారాపొదించలేదు. 'యిరవై వేలమైళ్లు ప్రయాణంచేసి,' బహుప్రయాసకోర్చి నేతిబీరకాయ స్వాతంత్ర్యంతో క్రిప్సుగారు భారతీయుల కండ్లనీళ్లు కుక్కవదలిచారు!

* * *

రాజప్రతినిధి 1940 ఆగస్టులో చేసిన ప్రకటనయొక్క సారమే క్రిప్సుగారు భారతీయులకిప్పుడు మహాప్రసాదంగా దానం చెయ్యబోయింది. క్రిప్సుగారి సూచనలనిస్సారతను గ్రహించే భారతరాజకీయపక్షాలవారందరూ వాటిని నిరాకరించారు. రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ సభ్యులను క్రిప్సుగారు అమెరికను మంత్రులతో పోల్చినందుకు క్రిప్సుగారి కల్పనాచాతుర్యాన్ని ఎంతైనా కొనియాడవచ్చు! నామమాత్రాధికారులైన రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ సభ్యులను అమెరికను మంత్రులతోనూ, ప్రజలచే ఎన్నుకొనబడిన అమెరికను అధ్యక్షుని, ప్రభుత్వ నియమితుడైన రాజప్రతినిధితోనూ పోల్చి ఒక్కదెబ్బలో ఐంద్రజాలికునివలె సర్వస్వతంత్రమైన అమెరికానూ, పరతంత్రమైన భారతదేశాన్నీ ఒకటిగా చేయటానికి ఘటనాఘటన సమర్థుడైన సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారికే చెల్లిపోయింది!

* * *

భారతదేశానికి దగ్గిర చుట్టమనేకాదు, గాంధీగారంటే తమకు గొప్ప గౌరవ భావమనికూడా క్రిప్సుగారు తమ దాయాదులైన అమెరికనులకు నచ్చజెప్పచూస్తున్నారు. ఏదే, గాంధీగారు వాస్తవిక జ్ఞానంలేని, సాధ్యాసాధ్యాలెరుగని స్వాప్నికవాదియట! యుద్ధసమయంలో బ్రిటిషు అధికారాన్ని తొలగిపొమ్మనటం శత్రువుకు దాసోహంపటమట! ఒక్కముక్కలో గాంధీగారి పైఖరి కాకులనుకొట్టి గద్దలకు వేయటమని క్రిప్సుగారు ప్రపంచానికి ప్రకటించారు!

* * *

ఒకసారి కాదు, రెండుమారులు కాదు, అనేక ప్రకటనలలో మహాత్ముడు కాంగ్రెసు పైఖరి స్పష్టపరిచాడు. బ్రిటిషు ప్రభుత్వం ఈసంహరించబడినప్పటికీ, స్వతంత్ర భారత ప్రభుత్వంయొక్క సమ్మతిపైన మిత్రరాజ్యాల సేనలు భారతదేశంలోనే వుండి అక్షరాజ్యాలదాడి నరికట్టవచ్చునని గాంధీగారు అసందిగ్ధంగా ప్రకటించినప్పటికీ బ్రిటిషు రాజ్యాంగవేత్తలీ వితండవాదం చేయటంలో వుద్దేశం ఏమిటి?

* * *

'న్యూ రిపబ్లిక్' పత్రిక వ్రాసినట్లు ప్రజాస్వామ్యం కోసం పోరాడుచున్నామని భావించేవారెవ్వరుగానీ నిష్కల్మష హృదయంతో మరల భారతీయులతో రాయబారాలు జరపటానికి సంకోచింపరాదు. కాని, మిత్రులమనే మిషతో ఇండియాను తీలదీసి, ప్రపంచాన్ని మధ్య పరుపసెంచినవారికి భారతీయులు దెప్పగలిగిందొక్కటే: 'ఇట్టి మిత్రులనుండి ఈశ్వరుడా! మమ్ము రక్షించు!'

నెహ్రూ చాంగ్‌కైషేకుల సమావేశము

ప్రపంచచరిత్రను మార్చు సంఘటన

సింగపూరునష్టము తప్పనిసరియైనది

తన గ్రంథంపీఠికలో, జార్జ్‌గంథరు అభిప్రాయప్రకటన

లండను, జూలై 27:—

సింగపూరు నష్టమునకు ధీమాగా, అజాగ్రత్తగా నుండడం కారణ మని నిందిస్తే సరిపోదు. సంవత్సరం ముందు జపానువారు ఇండో-చైనాను ఆక్రమించుటతో సింగపూరు పతనము తప్పనిసరియైనది, అని అమెరికను గ్రంథకర్త, జర్నలిస్టు అయిన జార్జ్‌గంథరు "ఆసియాలో" అనే తన గ్రంథంయొక్క పునర్ముద్రణలో అభిప్రాయం తెలిపెను ఆగ్రంథం సరిదిద్దబడి నేడు ప్రకటింపబడింది

"అప్పుడు యుద్ధం జరుగకుండా చేయవచ్చునని మనము అనుకొనుచుంటిమి. ఇండో-చైనానుండి జపానువారిని తరుమటకు బ్రిటిషువారు ఏవిధంగా సిద్ధంగా లేకుండిరో, అదేవిధంగా యంత్రాలు లేకుండా స్టేట్సులోని మనంకూడ అంతసిద్ధంగా లేకుంటిమి," అని అతడు వ్రాసెను.

నెహ్రూ చాంగ్‌కైషేక్ సమావేశము

చైనా యుద్ధము, ఇండియాలో రాజకీయ సంఘటనలను గంథరు యెట్లా జరిగినవో క్రమంగా ఉన్నదున్నట్లు వివరించి, మార్షల్ చాంగ్‌కైషేక్, పండిత జవహర్‌లాల్ నెహ్రూలాగార్లు కలుసుకొనుట "చరిత్ర క్రమమును మార్చగలట్టి సంఘటనలలో ఒకటి అని తెలిపెను. "మానవాళిలో సగంమంది సహకారం చైనునకు, ప్రజాస్వామ్యం పునకు, స్వాతంత్ర్యం చైనకు నడుచుచున్నట్లుగా ఈ సన్నివేశము అనుపించును." అని అతడు వ్రాసెను.

గంథరుకు సంగతులు తెలిపిన జపానువారందరుకూడ, "టోకియోమీద విమానదాడి జరగడ మసేది ఎంతమాత్రం సాధ్యంకాదు" తోచేవరకు జపానుకు తృప్తిఉండదు. అందువల్లరష్యాతో యుద్ధం తప్పనిసరి అనిచెప్పిరి.

రెండవరంగం ఎప్పుడు?

(1 వ పేజి తరువాయి)

గాని లేదనేయెడల, అమెరికనులయొక్కయు, బ్రిటిషువారి యొక్కయు నిష్కపటత్వమునకే కళంకముగా నుండును. అందుకొరకై చర్చిల్లుగారు రూజువెల్టుగారు కలిసి ఇదివరకు సంకల్పించియుండిరి. అందునిమిత్తమై సన్నాహములు వ్యూహములు తయారైనతోడనే ద్వితీయరంగం ప్రారంభింపబడును. అటువంటి ద్వితీయరంగమును మనము ఉపక్రమించే యెడల మనము తప్పక గెలువగలమనే అవకాశము ఉండాలి. అట్టి విజయావకాశమునకై బలయు పరిస్థితులు ఏర్పడవలెను అనగా,

(1) విమానబలములో అగ్రస్థానము, మన విమానబలము చిరకాలమునకు సరిపోవలెను, మన విమానసామర్థ్యము అత్యధికముగా నుండవలెను.

2. అవిచ్ఛిన్నంగా యెడతెరపిలేకుండా తగినంతసేనను మనము జర్మనీపైపుకు దండెత్తుటకు పంపవలెను, అందుకొరకై మనకు నౌకాసమూహము సమృద్ధిగా సిద్ధముగా నుండవలెను.

3. ఆ విధంగా మనము జర్మనీ మీదకు సమర్థముగా దండెత్తిన యెడల, అప్పుడు రష్యను యుద్ధరంగములో నున్నజర్మను సేనలో విశేషభాగము రష్యా నుండి ఇయి ద్వితీయరంగమునకు ఆకర్షింపబడినట్లగును. కాబట్టి జర్మను సేనను తూర్పు నుండి పశ్చిమపైపుకు ఆకర్షించ గల్గినంత సేనను మనము జర్మనీమీదకు పంపవలెను.

(4) జర్మనీమీదకు దండెత్తుటవల్ల మనము యీజిప్టులోగాని, ఇండియాలోగాని పోరాటమును సాగింపనక్కర లేదని అర్థముకాదు.

(5) ద్వితీయరంగమును ప్రారంభిస్తే నిరంతరముగా సేనలను సామగ్రులను ఇంగ్లండు నుండియు అమెరికానుండియు పంపుచుండుటకు కట్టుదిట్టములు ముందుగా జేయవలెను

(6) మనము శత్రువుపైకి దండెత్తినయెడల శత్రువుకు రాకపోకల సౌకర్యములు లేకుండా వారిని రైలుమార్గములను ధ్వంసము చేయవలెను. అందుకు తగిన సామర్థ్యంతో పొవలెను.

కాబట్టి ఉభయపక్షములకు సైనిక ఆయుధబలాబలములను సరిగా గమనించినటువంటివారు యీ ద్వితీయరంగము నెప్పుడు ప్రారంభించదగునో నిర్ణయించగలరు. కాబట్టి ద్వితీయరంగము విషయమై పరితపించేవారందరును, దానికొరకై కావలసిన సామగ్రులను సమకూర్చుటకు ఎక్కువగా పనిచేయవలెను. ద్వితీయరంగమును ఉపక్రమించుటకు తరుణము వచ్చినదా లేదా యను విషయమును బ్రిటిషు గవర్నమెంటువారే నిర్ణయింపగలరు.

ద్వితీయరంగమునకై సభలుచేసి ఆందోళన చేయవలెను

న్యూయార్కు, జూలై 27:—

అమెరికాలోని హెరాల్డ్ ట్రిబ్యూను పత్రికలో హార్కు సల్లివాను గారు యిట్లు వ్రాసిరి.

జర్మనీమీద దండయాత్ర సాగించుటకై మిత్రమండలి సేనలను ఇంగ్లండునుండి ఫ్రాన్సుకోస్తాకు చేర్చుటకై కలయు సౌకర్యసమూహము సమృద్ధిగానే సిద్ధముగానున్నది. జర్మను జలాంతర్గాములవల్ల ఎన్నినౌకలు మునిగినను ద్వితీయరంగ దండయాత్రను ఉపక్రమించుటకు నౌకలకు కొరతలేదు. మిత్రరాజ్యాలకు కావలసిన విమానాలుగాని, మందుసామగ్రిగాని ఇంగ్లాండులో సమృద్ధిగానే యున్నవి. జర్మనీమీదకు పశ్చిమదేశమునుండి మిత్రరాజ్యాలవారు దండెత్తిన క్షణముదే జపానువారు సైబీరియామీదకు దండెత్తుట నిశ్చయం. లేదా ఆస్ట్రేలియామీదకు దండెత్తగలరు.

హెరాల్డు బెదరింపు

మహాత్ముని జవాబు

లండను, జూలై 27:—

వార్ధా తీర్మానమును నిరసిస్తూ డెయిలీ హెరాల్డు పత్రికలో ప్రధానవ్యాసములో వ్రాసినదానిని సరించి గాంధీగారు సంపాదకుని కిలాగుత్తరంతివార్తను పంపారు.

"ఇప్పుడు అన్నిదేశాలవారూ కూడా కాంగ్రెసువారిని బెదరించి లొంగదీయవలెనని చూస్తున్నారు. ఈలాగు బెదరిస్తున్నవారిలో మీరు కూడా చేరడం దయాలేశమైనా లేకుండా నరకడంవంటిదే. ఈ లాగు బెదరించడానికి ఆధార మేమీ కనపడదు గనుక యితరుల ప్రోత్సాహమే దీనికి కారణమై వుండవలెనని తోస్తున్నది."

డెయిలీ హెరాల్డు ప్రత్యుత్తరం

దీనినినుంచి నేడు సంపాదకీయ వ్యాసములో యీలాగు వ్రాయబడినది.

"బ్రిటను దొరతనమువారి ప్రోత్సాహము వల్లనే నే నీవిమర్శను చేశానని గాంధీగారభిప్రాయపడినట్లు తంతివార్తవల్ల తోస్తున్నది. అది యెంతమాత్రము నిజంకాదు. బ్రిటనులో లేబరుపార్టీకి చేరిన స్త్రీలకు పురుషులకు యావన్మందికీకూడా యిటువంటి అభిప్రాయమే వున్నదన్న నమ్మకముతోనే యీ లాగు విమర్శచేయబడినది. కార్మిక పార్టీవారి అభిప్రాయమును వెల్లడించుటయే యీపత్రికకు ముఖ్యకర్తవ్యము."

సమాధాన మార్గము

(1-వ పేజి తరువాయి)

3. హోం, ఫైనాన్సుశాఖలకు భారతీయులపరముచేయవలెను. భారత శాసనములో సెక్రటరీను కొన్నిశాఖలు ఇంగ్లీషువారి చేతులలో నుండవలెననియు కొన్ని భారతీయుల పరమై యుండవలెననియు లేదు. ఇండియాలో ప్రభుత్వసేవయందు పదిసంవత్సరముల అనుభవము గలవారు ముగ్గురుండవలెనని మాత్రము శాసనములో మున్నది. అట్టివారు ముగ్గురు యీరోజున దొరకగలరు. మేము 'జాతీయ ప్రభుత్వము' అనే మాట పెట్టుకోకుండా వారి నియామకమునకు అంగీకరించవలెను. ప్రభుత్వ నిర్వాహకులలో మార్పుతోగాని, ఉద్యోగ నిర్వహణములో మార్పులోగాని యీ ప్రయోజనము సాధ్యమైనయెడల ప్రభుత్వము వారందు కాక్షేపించరాదు.

4. రాష్ట్రములందు ప్రభుత్వాధికారములో నుండు అజ్ఞేయజరులను తీసివేసికో అలిమను ప్రభుత్వములను స్థాపించవలెను.

5. శాసనోల్లంఘనమును ప్రారంభించవలెనను సూచనమ పూర్తిగా విడనాడలేదు. అందరును శత్రువును నిరోధించుటెట్లు అనే విషయమునందే శక్తిని ఆలోచనను వినియోగించవలెను.

గాంధి-జిన్నా-సావర్కరు సమావేశం

6. గాంధి, జిన్నా, సావర్కరు, యితర పక్షముల నాయకులుగలసి ఒక కాన్ఫరెన్సు జరిపి అందు యుద్ధసమయంలో యే విధంగ ప్రభుత్వం నడుపవలెనో పరిష్కరించి, భవిష్యత్తునందు రాజ్యాంగ నిర్మాణమునకు వలయు నేర్పాటులను జేయవలెను.

7. అట్టి కాన్ఫరెన్సు జరుపుభారలకు భారతప్రభుత్వమువారు పూర్తిగా సహాయము జేయవలెను.

ఇండియా, ఇంగ్లాండు దేశములు రెంటియొక్క మంచిని ఉద్దేశించి నేను అవసరమని తలంచిన యీ సూచనలనొన్నింటిని జేసితిని.

ద్వితీయ రంగాన్ని ఎదుర్కొన జర్మనుల 50 డివిజనులు తయారుగా వున్నవి

స్టాకుహోం, జూలై 27:—

స్వీడెను దేశంలోని స్టాకుహోం టైడింగెను అను పత్రికకు బర్లిను విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

అయిరోపాఖండ పశ్చిమభాగంలో ఇది వరకు ఉంచబడిన జర్మను సేనలుగాక, మిత్రరాజ్యాలవారు ద్వితీయరంగం ఉపక్రమించే యెడల ఎదిరింపగల్గుటకు మరొక 40 లేక 50 డివిజనుల జర్మను సేనను జర్మను సేనానాయకుడు మార్షలు వాను రన్‌స్టెడ్‌గారు సిద్ధముగా ఉంచియున్నారు. ఇంగ్లీషు ఛానెలుకు ఎదురుగాఉన్న కోస్తా మీదనే మిత్రరాజ్యాలవారు తమ దండయాత్రను సాగిస్తే సాగించగలరని జర్మనులు తలంచుచున్నారు.

అజీర్ణమునకు అన్నిరకాలు మరియు కడుపులోని జబ్బులకు హ్యూలెట్సుమిక్స్చరు ఎంత వయస్సులోనైన సేవించుడు.

HEWLETT'S MIXTURE

మంచి మిక్సులపద్ధతిని పొట్లములోను 4 ఔన్సులు మరియు 10 ఔన్సుల సీసాలలో దొరుకును.

చిత్తూరు మునిసిపాలిటీపై నష్టపరిహారం దావా

దావాతో మునిసిపలు సంఘానికి సంబంధంలేదను వాదన

సభ్యులలో తీవ్ర భేదాభిప్రాయాలు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, జూలై 25:—

ఆంధ్రా ఇన్సూరెన్సుకంపెనీ అర్జనైజరు శ్రీ నరసింహమూర్తిగారు చిత్తూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో చిత్తూరు మునిసిపాలిటీమీద 3,500 రూపాయలకు తెచ్చిన నష్టపు దావా విషయమై 14-7-42 తేదీ కూడిన సభయందు సంఘమువారు కొంత చర్చ జరిపి 22-7-42 వ తేదీకి వాయిదా వేసియుండిరి.

ఆ విషయము నిన్నటిదినము చేర్మెన్, రావుసాహెబు శ్రీ జి. గురవప్పనాయుడుగారి యాజమాన్యమున కూడిన సభలో చర్చింపబడినది.

శ్రీ గోవిందసామి నాయకరుగారు పై దావా మునిసిపలు సంఘమునకు సంబంధించినది కాదనియు, దావా యేర్పడుటకు కారణభూతులైనవారే బాధ్యులు గాన కోర్టువారు దావా పరిహారము సంఘమునకు సంబంధించునట్లు చేయవలె నని కోరు తీర్మానము నుపపాదించిరి. దీనిని శ్రీ మునిశెట్టిగారు బలపరచిరి.

అనంతరము, పై తీర్మానము ననుసరించి వైస్‌చేర్మెన్ శ్రీ టి. ఎస్. కృష్ణస్వామి రావుగారు మునిసిపల్ సంఘమునకు, దావా ఖర్చు ఎట్టి సంబంధము లేదనుటకు మాత్రము సంఘము తరపున వకీలునేర్పాటుచేయవలెనని కోరు తీర్మానము నుపపాదించిరి. దీనిని శ్రీ మునిశెట్టిగారు బలపరచిరి.

పై తీర్మానము ప్రకారము వైస్‌చేర్మెన్ శ్రీ టి. ఎస్. కృష్ణస్వామి రావుగారు మునిసిపల్ సంఘమునకు, దావా ఖర్చు ఎట్టి సంబంధము లేదనుటకు మాత్రము సంఘము తరపున వకీలునేర్పాటుచేయవలెనని అని సవరణ నుపపాదించిరి. ఈ సవరణను శ్రీ అబ్బాయిశెట్టిగారు బలపరచిరి. పిమ్మట పై తీర్మాన సవరణలను చేర్మెన్‌గారు ఓటుకు బెట్టిరి. హాజరైయుండిన 12గురు సభ్యులలో 7 గురు పైతీర్మాన, సవరణల కనుకూలముగా ఓటుచేసిరి. మిగిలిన 5,గురు ప్రతికూలముగా ఓటుచేసిరి. చేర్మెన్‌గారు పై తీర్మాన, సవరణ లంగీకరింపబడినట్లు డిక్లేరుచేసిరి.

సభ్యులు సభవదలి పోయినందుకు ఆక్షేపణ

అటుతరువాత అనుకూలముగా ఓటుచేసిన పై 7 గురిలో ఇబ్రాహిం సాహెబు అనువారు ఓటునిచ్చినపిమ్మట సభనుంచి వెడలిపోయిరి. శ్రీ అబ్బాయిశెట్టిగారు పోలునడిగిరి. అప్పుడు ప్రతికూలముగా ఓటుచేసిన 5 గురిలో నొకరగు డాక్టరు శ్రీ శ్రీపతిశెట్టిగారు లేచి విషయము పూర్తికాకముందే యొకసభ్యుడు లేచిపోవుట న్యాయముకాదు, కావున తీర్మానసవరణ లంగీకరింపబడినట్లు పరిగణింపకూడదని యాక్షేపించి యందుకై చేర్మెన్‌గారు రూలింగ్ నియ్యవలెనని కోరిరి

అప్పుడు అనుకూలముగా ఓటుచేసిన మిగతా 6 గురున్నూ, సభనుండి వెడలిపోయిరి.

చేర్మెన్‌వారు పైఆక్షేపణను వ్రాసుకొనిరి.

బందరు మునిసిపల్ మీటింగు

బందరు, జూలయి 22: —

బందరు మునిసిపల్ కౌన్సిలువారి అత్యవసరసభ సోమవారం సాయంత్రము జనాబ్ యం. యం. తక్కి సాహెబుగారి అధ్యక్షతన సమావేశమైనది.

ట్రంకురోడ్డు 1 మైలు 510 అడుగుల వరకు సిమెంటు చేయుటకు జానిటరీ ఇంజనీరుగారు మంజూరు చేసిన ఎస్టిమేటు బాబ్లా రూ 102720/- పూర్తి గ్రాంటును ప్రభుత్వము నిప్పించుమని కోరుట కును, రాబట్టినపేట స్కీము చుట్టును నున్న రోడ్డులకు, క్యాంటన్‌మెంటు రోడ్డు 1000 అడుగుల పొడుగునను సిమెంటు చేయుటకును ఆ రోడ్డు కిరువైపుల శాలివడకబాటల చేయుటకును రూ 20735/-ల మంజూరు చేయుచూ తీర్మానించిరి.

ఇటీవల మునిసిపల్ బిల్‌కలెక్టరైన ఆర్. యస్. రామారావు వసూళ్లుచేసిన పన్నుల అపహరణ సందర్భమున రామారావుకు జామీందారుగా ఉన్న వారిపై రూ 500/-లకు వ్యాజ్యము వేయుటకును తీర్మానించబడెను.

కమిషనరు బదిలి నిలపమని కోరిక

మునిసిపల్ కమిషనరు గారైన శ్రీ బి. మల్లప్పగారిని విశాఖపట్టణమునకు ట్రాంసు ఫరుచేయుచూ పంపిన ప్రభుత్వ ఆర్డరు సందర్భమున, మునిసిపాలిటీవారు పట్టణ ఇంప్రూవుమెంటు నిమిత్తం తీర్మానించిన స్కీములను అమలుజరుపుటకు అబంకములు కల్గుననియు, విమానదాడి రక్షణకు చేయుచున్న పనులు పూర్తి యగుటకు అవకాశముండదుగావునను, శ్రీ మల్లప్పగారి పరిపాలన తృప్తికరముగా యున్నది గావునను వారిని యిచ్చట కొంతకాలము ఉంచవలెననియు ట్రాంసుఫరు రద్దు చేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానించబడెను. (స్వ. వి.)

తెనాలిలో సిమెంటు రోడు పని ఆగిపోవుట

సిమెంటు బస్తాల లెక్కల తప్పిలు కారణమని కమిషనరు ప్రకటన

ప్రభుత్వం విచారణ జరుపవలెనని మునిసిపలుసంఘం తీర్మానం

(స్వకీయవిలేఖరి)

తెనాలి, జూలై 24:—

తెనాలి పురపాలకసంఘ సాధారణసమావేశము శ్రీ రాయలి సత్యనారాయణచౌదరి (వైర్మన్) గారి అధ్యక్షతను జరిగెను. ప్రస్తుతము తెనాలిలో మెయిన్ బజారులో చేయుచున్న సిమెంటు రోడ్డు పని హఠాత్తుగా నిలుపబడుటచే ప్రజలకాకపోకలకు అసౌకర్యముగానున్నది. దీనిని గురించి శ్రీ కన్నెగంటి వీరయ్యచౌదరిగారడిగిన ప్రశ్నలకు శ్రీ కమీషనర్ యస్. కృష్ణయ్యశెట్టిగారు కొన్నిటికి మాత్రము సమాధానములు నిచ్చిరి. సిమెంటు బస్తాలవిషయములో లెక్కలలో తప్పిలు గలిగి విచారణలో నున్నదనియు, అందుకై ప్రస్తుతము సూపర్వైజరుగారు సస్పెండులో నుంచబడిరనియు, విచారణ యయినపిదప కవుంసిలవారికి పూర్తి సమాధానముల ఇవ్వబడునని యు, అంతవరకు సమాధానముల నిచ్చుటకు వీలులేదనిరి.

ప్రభుత్వ విచారణ అవసరము

తరువాత శ్రీ నీలం రాఘవయ్యచౌదరిగారు ప్రస్తుతము సిమెంటు బస్తాల విషయములో లెక్కల తప్పిళ్లనుగురించిచేయు విచారణ ప్రభుత్వంవారే విచారింపవలెగాని కమీషనర్‌గారు విచారింప వీలులేదనియు త్వరలో ప్రభుత్వంవారే విచారణను పూర్తిచేసి ప్రజల కాకపోకలకు సౌకర్యము కలుగునటుల సిమెంటురోడ్డు పూర్తిగావింపవలెనని తీర్మానమును ప్రవేశపెట్టిరి. ఉపద్రష్ట వెంకట రామయ్యగారు కమీషనరుగారే విచారణను జరిపిన బాగుండునని రి. వైతీర్మానమును వోటునకు బెట్టగ తీర్మానమునకనుకూలముగా 12 మంది ప్రతికూలముగా 9 మంది వోటు జేయుటచే తీర్మానము నెగ్గినదని ప్రకటించబడెను.

అప్పర్ గోదావరి ఆటవికజాతుల అభివృద్ధి సంఘము

భద్రాచలం, జూలై 20:—

యీరోజున కన్యకాపర మేశ్వరి పత్రంలో అప్పర్‌గోదావరి ఆటవికజాతుల అభివృద్ధికిగాను కోయవిద్యార్థులకు భోజనవసతి గృహ నిర్మాణమునకుగాను ఒక బహిరంగసభ శ్రీ కురిచేటి శ్రీరామమూర్తిగారి అధ్యక్షతక్రింద జరుపబడినది.

ఆసభలో 30 మంది సభ్యులను చేర్పడమైనది. ఇందులకు ఒకసంఘ స్థాపింపబడెను. శ్రీ కురిచేటి శ్రీరామమూర్తిగారు అధ్యక్షులుగాను, శ్రీ కందుకూరి ఆదినారాయణయ్యగారు కార్యదర్శిగాను, శ్రీ మాదిరెడ్డి దయానంద పరస్వతిరావుగారిని సహాయ కార్యదర్శిగాను ఎన్నుకొనిరి. (ఒ. వి.)

పాలకొల్లులో పునర్వివాహం

పాలకొల్లు, జూలై 21:—

నర్సాపురం హిందూ స్త్రీ పునర్వివాహ సహాయకసంఘ యాజమాన్యమున పాలకొల్లు మున్సిపల్ కమీషనరుగారగు శ్రీ బి. సూర్యనారాయణరావుగారి అధ్యక్షతనమన్న సాయంకాలము శ్రీ రామచేటలోని శ్రీ నందివాడ వెంకట రంగయ్యగారి ఆశ్రమములో వెలనాటిశాఖకు చెందిన వధువు శ్రీమతి రుద్రాభట్ల కోటీశ్వరమ్మకును, ప్రస్తుత రాజమండ్రి నివాసియగు వరుడు శ్రీ మండలూరి ఎస్. కృష్ణమూర్తిగారికిని వివాహమహోత్సవము అత్యంత వైభవముగ జరుపబడెను.

ఈ వివాహమునకు ఏర్పాట్లన్నియు పురపాలకసంఘ సభ్యులగు శ్రీ నందివాడ సత్యనారాయణగారి అధ్వర్యమున జరుపబడెను. పురప్రముఖులనేకులు ఈ వివాహ ఉత్సవమునకువచ్చి వధూవరులకు శుభాశీర్వదించిరి.

(స్వ. వి.)

గుంటూరులో కృతిసమర్పణోత్సవం

గుంటూరు, జూలై 27:—

ఈనెల 29 వ తేదిన గుంటూరులోని నవ్యసాహిత్య పరిషత్కార్యాలయములో తెనాలి సంస్కృతి కళాశాలాధ్యక్షులు శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు రచించిన నవరసరంగాశ్రమము గ్రంథము శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రిగారికి కృతిగ ఇవ్వబడును. ఈ మహోత్సవమునకు సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు అధ్యక్షతి వహించెదరు.

కర్నూలుకు నాటకశాల

నిర్మించుటకు మునిసిపలు సంఘం తీర్మానం

కర్నూలు, జులై 24:—

నిన్న జరిగిన కర్నూలు మున్సిపల్ కౌన్సిలుయొక్క అత్యవసర సమావేశములో రాణీతోటలో సినిమానాటకములకు ఉపయోగపడు ఒక హాలును నిర్మించుటకును అందుకుగాను ఒక మదరాసు శిల్పిని నూటికి 7½ వంతున యిచ్చి యేర్పాటుచేయుటకును తీర్మానించిరి. పిల్లల్ పార్కులో ఒక నూతన పాస్‌టర్‌ను కట్టుటకును అందుకు రూ 300/- మంజూరుచేసిరి.

1941 42 సం॥ కర్నూలు మున్సిపలు కౌన్సిలుయొక్క పరిపాలన నివేదికపై జిల్లా కలెక్టరుగారు చేసిన రిమార్కులను కౌన్సిలువారు రికార్డుచేసిరి.

సమాధిచేసిన శవమును అనుమానమువై బయటకుతీయుట

కర్నూలు, జూలై 24:—

కర్నూలు సబ్ మేజిస్ట్రేటు సమక్షమున కర్నూలు పోలీసు యిన్‌స్పెక్టరగు యస్ యం. సత్తారుగారు మొన్నటిరోజు మహమ్మదీయుల శ్మశానమునుండి మోహిద్దీన్ (28సం) శవమును బయటికి తీయించిరి.

యీ సందర్భములో పోలీసువారు రనూత్ రహీమును అరెస్టుచేసియున్నారు.

(స్వ. వి.)

కడపతాలూకా రైతుల సమావేశము

కడప, జూలై 26:—

కడపతాలూకా రైతుసంఘ సమావేశము చింతకొమ్మదిన్నె గ్రామములో శ్రీ పి. నరసింహారెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను.

కడపజిల్లా కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారు సభను ప్రారంభించిరి. శ్రీ వై. బలరామమూర్తిగారు పతాకోత్సవము జరిపిరి.

జర్మనీ, జపాన్ దేశములను ఎదిరింపవలెననియు, డిటెన్యూలనెల్లనిని ప్రభుత్వమువారు విడుదలచేయవలెననియు, జాతీయైక్యత పెంపొందింపవలెననియు, జాతీయ ప్రభుత్వమును స్థాపించుటకు పాటుపడవలెనను తీర్మానములు ఆమోదింపబడెను. (స్వ. వి.)

కీ॥ శే॥ శ్రీ చెల్లూరి కోటయ్యగారు

కొవ్వూరు, జూలై 25:—

కొవ్వూరులో ఆంధ్రపత్రికా ఏజంటు శ్రీ చెల్లూరు వీరభద్రరావుగారి తండ్రియు, స్థానిక హైస్కూలులో పుపాధ్యాయులును అగు శ్రీయుత చెల్లూరు కోటయ్యగారు నిడదవోలులో వారి స్వగృహమున 45 ఏట స్వర్గస్థులైరని తెల్పుటకు విచారించుచున్నాను. స్థానిక హైస్కూలును సంతాప సూచకముగా మధ్యాహ్నముపూట మూసిరి.

(స్వ. వి)

పత్తికొండతాలూకాలో కలరా

పత్తికొండ, జూలై 25:—

పత్తికొండ తాలూకా ఆఫీసుకు వచ్చిన రిపోర్టుల ప్రకారం తాలూకా గ్రామములలో జూలై 22 వ తేదివరకు కలరా సోకినవారి సంఖ్య మరణించినవారి సంఖ్య ఈ దిగువ తెలుపబడినది. పెరవలి 32-17, పత్తికొండ 61-22 మద్దికెర 243-108 దేవనకొండ 42-25 సంకనూరు 23-9 గోనెగండ్ల 51-20 పుటకల మద్ది 6-1 బరోవనూరు 4-2 వాగులనుడిసె 17-11.

(స్వ. వి.)

కడపజిల్లాలో కలరా

కడప, జూలై 28:—

ఇక్కడ అధికారులకు చేరిన వార్తల ప్రకారము జూలైనెల 18 తేదితో అంతమందువారములో ఈ జిల్లాలో పలుతాలూకాలలో 435 మందికి కలరా తగిలినట్లును, అందులో 201 రు మరణించినట్లును తెలియుచున్నది.

కడప మునిసిపల్ ఆవరణములో పల 9 మందికి కలరా తగిలినట్లును అందులో 5 మరణించినట్లును తెలియుచున్నది.

(స్వ. వి.)

షోడశనామసంకీర్తనసప్తాహం

మద్రాసు, జూలై 26:—

జూలైనెల 27 వ తేది మొదలు ఆగస్టు నెల 3 వ తేది సోమవారము ఉదయపర్యంతము నెం. 24, నారాయణమొదలి వీధిలో కలివి రాయన్నశ్రేష్ఠిగారి గృహమందు అఖండ హరినామసంకీర్తనాచారము శుభవసప్తాహం జరుపబడును. (ఒ. వి)

ఆంధ్రబర్మాకాందిశీక మహాసభ

బారువలో శ్రీరంగాగారి అధ్యక్షతను జరుగుట

బారువ, జూలై 24:—

విశాఖపట్నంజిల్లా రైతుసంఘ సభ్యుడు క్రింద ఈనెల 21 వ తేదిన బారువ గ్రామంలో శ్రీ ఆచార్యరంగాగారి అధ్యక్షతను ఆంధ్రబర్మా కాందిశీకమహాసభ జయప్రదముగా జరిగినది. ఈమహాసభకు ఆంధ్రరాష్ట్రంయావత్తునుండి వివిధతరగతుల కాందిశీకులు హాజరైరి. రైతుకూలీలపాటలతో మహాసభ ప్రారంభమైనది.

తరువాత ఆహ్వానసంఘకార్యదర్శి శ్రీ కొరకల సూర్యనారాయణగారు సన్మానపత్రము చదివిరి.

స్వాగతోపన్యాసము

పిమ్మట బర్మా ఎసెంబ్లీ సభ్యుడైన శ్రీ అవటపల్లి నారాయణరావుగారు తన ప్రారంభోపన్యాసములో కూలీలకు బర్మాలో మేస్త్రీలు, కంపెనీ అధికారులు చేసిన అన్యాయములగూర్చిన్నీ, యుద్ధము వచ్చినపిమ్మట కాందిశీకుల కష్టాలు, దారిలో పడినబాధలు నష్టాలగూర్చిన్నీ చెప్పిరి.

అధ్యక్షోపన్యాసం

పిమ్మట రంగాగారు తన అధ్యక్షోపన్యాసములో బర్మాకూలీల నాయకుడైన శ్రీ అవటపల్లి నారాయణరావుగారి అఖండ సేవను ప్రశంసిస్తూ ప్రస్తుత ప్రపంచపరిస్థితులు తెలియపర్చి కాందిశీకుల రక్షణ విషయమై ప్రభుత్వము చేయవలసిన కర్తవ్యముగూర్చి అనేక ముఖ్యతీర్మానాల సారాంశాలపై ఉపన్యసించిరి.

పిమ్మట ఆంధ్ర బర్మా కాందిశీక రక్షణ కమిటీని నియమించడమైనది. తరువాత శ్రీ రామస్వామి, గంగయ్య, నర్సయ్య, నీలయ్య, మల్లిశెట్టిగార్లు కాందిశీకులు ప్రస్తుతము పడుతున్న బాధలగూర్చి ఉపన్యసించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ దుర్గబోసాహెబుగారు జమాఖర్చులు వినిపించినపిమ్మట అభివందనాలతో సభ ముగిసినది. (ఒ. క.)

నంద్యాల పురపాలకసంఘము

కమిషనరుగారి పరిపాలనానివేదిక

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జూలై 23:—

"ఇంతకు పూర్వ మీపురమున నిర్మింపబడియుండు మురికికాల్వలు, ఆరోగ్యవిధులనుసరించి పబడకయును, సుట్టుపుటేక యుండుటచే నాటియందు నీరు నిల్చి మురుసుచున్నది. యీపురమున త్రాగుటకే మంచినీరు కరవగుటచే మురికికాల్వలను తృప్తికరముగా నీటితో శుభ్రపరచుటకష్టసాధ్యమగుచున్నది. దానికి దోడు మురికికాల్వల శుభ్రపరచు నిబంధనయు చాలా తక్కువ. పైవాటిని బాగుపర్చి, పట్టణపారిశుద్ధ్యమును పెంపొందింపవలయునన్న యీపురమునకు మంచి నీటిసరఫరా స్కీమునున్ను, సర్వేస్ డ్రెయినేజి స్కీమునున్ను నెలకొల్పుట అత్యంత అవసరము. ఆ విషయమును ప్రభుత్వమువారాలోచించుచున్నారు" అని నంద్యాల పురపాలకసంఘ 1941-42 వ సంవత్సరపు వార్షిక నివేదికయందు కమీషనరు అగు శ్రీ హైదరుల్లాఖాన్ బి. ఏ. గారు తెలియపర్చిరి.

విద్యావ్యాప్తి

యీ పట్టణము ఉన్నతవిద్యమగూర్చి తెలియపర్చుచు, ఆదాయము పోను వ్యయము రు 77,86 లు అగుచున్నట్లు తెలుపబడెను.

ప్రాథమికవిద్యకై మొత్తము వ్యయము రు 15661 లు. అందు రు 5041 లు రాష్ట్రప్రభుత్వము వారొసంగిరి. యింతవరకు యీపురమున విద్యాపన్ను విధింపబడలేదు. ప్రాథమికవిద్య కాతా రు 1452 లు జమతో ముగింపబడెను.

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి స్కీమును యీ పురమున ప్రారంభించు విషయమున ప్రభుత్వపు ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటువారు శ్రద్ధవహించుచున్నారు. యుద్ధానంతర మా స్కీము నెలకొల్పబడునని తెలియపర్చబడినది.

నైవేద్యరోడ్డుతో చేరునటుల ఒక పై-పాస్ రోడ్డు అత్యంతావసరమై యున్నది. అందులకై వలయు సూచనలు ప్రభుత్వమువారికి పంపబడియున్నవి.

ఆదాయవ్యయములు

యీ సంవత్సరమున పురపాలక సంఘమునకు మొత్తం ఆదాయం రు. 1,62,944/- మొత్తము వ్యయము రు. 1,57,371/-.

కమీషనరు ప్రశంస

పురపాలక సంఘముల యొక్కయు, స్థానికసంస్థల యొక్కయు డిప్యూటీ యిన్స్పెక్టరుగారు యీ పురపాలక సంఘమును తనిఖీజేసి, కమీషనరుగారు ప్రశంసనీయ పరిపాలన నిర్వహించుచున్నారని అభిప్రాయం తెలిపిరి.

కర్నూలుజిల్లాలో కలరా

ఇంకను ప్రబలియున్నది

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, జులయి 26:—

కర్నూలుజిల్లాలో కలరా యింకను తీవ్రముగా ప్రబలుచున్నది. పత్తికొండ తాలూకాకు చెందిన మద్దికెరగ్రామములో మాత్రము జూలై 22 కు అంతమయిందనివారపు లెక్కలు ప్రకారము దినమునకు 12 మందికి వ్యాధిసోకి 7 గురు చనిపోయిరి. వ్యాధి ప్రారంభమైనప్పటినుండి యింతవరకు 224 గురికి వ్యాధిసోకి 98 గురు చనిపోయియున్నారు. ఆరోగ్యశాఖవారు యెంత ప్రయత్నము చేయుచున్నను వ్యాధి యింకను తగ్గు సూచనలు కనబడనందున ప్రజలు చాల భయపడుచున్నారు.

కొన్నిలెక్కలు

తాలూకావారలెక్కలప్రకారము కర్నూలు, పత్తికొండ, నందికొట్కూరు, డోను, శిరువెల్ల, కోయిలకుంట్లతాలూకాలలో వ్యాధి యింకను యెక్కువ గ్రామములకు ప్రాకుచున్నట్లును, నంద్యాల తాలూకాలో మాత్రము అట్లేయున్నట్లును తెలియుచున్నది. జూలై 18 కి అంతమైనవారములో కోయిలకుంట్ల తాలూకాలో 17 గ్రామములలో 58 గురికి వ్యాధిసోకి 23 గురు చనిపోయినట్లును, నంద్యాల తాలూకాలోని 16 గ్రామములలో 86 గురికి వ్యాధిసోకి 47 గురు చనిపోయినట్లును, కర్నూలు తాలూకాలోని 28 గ్రామములలో 285 గురికి సోకి 118 గురు చనిపోయినట్లును, శిరువెల్ల తాలూకాలోని 10 గ్రామాలలో 80 గురికి సోకి 42 గురు చనిపోయియున్నారు. పత్తికొండ తాలూకాలోని తొమ్మిది గ్రామములలో జూలై 17 నుండి 22 లోపల 130 గురికి వ్యాధిసోకి 64 గురు చనిపోయియున్నారు. నందికొట్కూరు తాలూకాలో 21 గ్రామాలలో వ్యాధి ప్రబలియున్నది. నంద్యాలపట్టణములో యీ నెల రెండవవారం ప్రారంభమైన వ్యాధివల్ల 19 గురికి సోకి 8 గురు చనిపోయియున్నారు.

డోనుతాలూకా

యీనెల ప్రారంభములో డోను తాలూకాలో ఒక గ్రామములో మాత్రము కలరాయుండినను యిపుడు 14 గ్రామములకు వ్యాపించి 93 గురికి సోకి 44 గురు చనిపోయియున్నారు. డోను గ్రామములోని ప్రజలు బుగ్గకాలువ నీరు త్రాగుచున్నందువల్లను, ఆ కాలువలో ఒక భిక్షుకుడు కలరా సోకి అందులో పడి చచ్చినందున ఆ నీటిని ప్రజలు ఉపయోగించరాదనియు ఐ. పి. సి. 144 సెక్షనుక్రింద ఒక ఉత్తరవును జారీచేయవలసినదని జిల్లా హెల్తుఆఫీసరుగారు డోను సివిలనల్ మేజిస్ట్రేటుగారిని కోరియున్నారు. డోనులో ప్రతివారంజరుగు సంతనుకూడ ఆ పుదలచేయవలసిందనివారు జిల్లాకలెక్టరుగారినికూడ కోరియున్నారు యింతకుపూర్వము కర్నూలు, నంద్యాలు, పత్తికొండ తాలూకాలు కలరాసోకిన ప్రదేశములు ప్రజారోగ్యచట్టము శెక్షను 76 క్రింద ప్రకటించియున్నప్పటికిన్ని, మొన్న బుధవారం నందికొట్కూరు తాలూకాకుకూడ కలరా వ్యాపించిన స్థలముగా జిల్లాకలెక్టరుగారు ప్రకటించియున్నారు.

కర్నూలు నగరం

కర్నూలు పట్టణములో 23 తేదివరకు 89 మందికి వ్యాధిసోకి 28 గురు చనిపోయియున్నారు. గత జనాభాలెక్కలు ప్రకారము యీపట్టణములో 44,914 జనసంఖ్యయున్నప్పటికిన్ని యింతవరకు 10,290మందికి మాత్రముటీకాలు వేయియున్నారు నంద్యాలు పట్టణములోవలె టీకాలు కర్నూలుపట్టణములో చురుకుగా జరుగుటలేదని జిల్లా ఆరోగ్యశాఖాధికారి తెలుపుచున్నారు.

డా॥ కజిన్సుగారి జన్మదినోత్సవము

మదనపల్లిలో జరుపబడుట

మదనపల్లి, జూలై 23:—

మదనపల్లి బిసెంటు హాలులో నిన్నటి దినము డా॥ కజిన్సుగారి జన్మదినోత్సవము జరుపబడెను. మద్రాసు దేశీయవైద్యపాఠశాలయొక్క ప్రిన్సిపాలు శ్రీ కాట్టెన్ జి. శ్రీనివాసమూర్తిగారు అధ్యక్షతవహించిరి. మద్రాసు మాజీమంత్రి శ్రీ ఎ. రంగనాథం మొదలిగారు అధ్యక్షుని కజిన్సుగారిని సభ్యులకెఱుకపఱచిరి.

17 సంఘములయొక్క ప్రతినిధులు శ్రీ కజిన్సుగారు భారతదేశమందు విద్యావ్యాపకమునకును, సంస్కృతికిని, కళాభివృద్ధికిని చేసిన కృషినిగూర్చి ప్రశంసించుచు ఉపన్యసించిరి.

డాక్టరు ఆరండేలు, సర్ సి. పి. రామస్వామిఅయ్యరు, సర్ సి. వి. రామన్ గార్లును, తిరువాన్కూరు విశ్వవిద్యాలయమువారును, ఇంకను అనేకులు తంతియూలమున అభినందనముల పంపిరి.

శ్రీ కజిన్స పండితుడు కడపట ఉచితరీతిని ప్రత్యుత్తర మొసంగెను. ఇ. యన్. సుబ్రహ్మణ్యంగారి అభివందనములతో సమావేశము ముగిసెను. (స్వ. వి.)

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

FREE
RADIUM CHEMICAL GOLD
Wanted Agents every where. Particulars Free.
Persons willing to have a Sample Set containing 6 Tolas R C gold 2 Earings, 2, Bangles 2, Rings must send -/9/- Stamp or M O. in advance for Packing & Postage
ALLIED TRADERS P.B. No 261 LAHORE

ఇతర జోక్యము లేనివానిగా ఉండుము !

ఒకవిషయము సత్యమని వ్యక్తి తనంతట తాను నిర్ధారణచేసికొని తదితర విషయములను నమ్మనివాడే ఇతరజోక్యము లేనివాడు.
పుకారులవిషయంలో జోక్యము కలుగజేసికొనవద్దు.
నిన్ను తప్పుదారిలో పెట్టేందులకుగాను జపానులో ఈగాథలు కల్పింపబడుచున్నవి.
పుకారులను నమ్మవద్దు.
జపానును ఎదుర్కొనేందులకు హిందూదేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

పుకార్లను నమ్మకుడు
జపానును ఎదుర్కొనేందులకు హిందూదేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

గెల్వుడు
మొదటి బహుమతి రు. 10,000
చిక్కులలో నున్న సోదర, సోదరీమణులకు తోడ్పడుడు
అంతేగాక
ఒకటి, రెండు, మూడు, నాల్గు తప్పుల యెంట్రీలకు కన్‌సొలేషన్ ప్రైజులు రూ. 10,000
ఈ సంస్థ ప్రభుత్వము, రెడ్‌క్రాస్ సొసైటీ కాంగ్రెస్ హిందూమహాసభ, ముస్లింలీగుల తరపున పనిజేయుచు, వాటినుంచి కొంత మందిని నియమించి, వారిచే పదరు రిలీఫ్ ఫండునకు పంపకము జేయించును.

అన్ని సరియైనసొల్యూషను 1942 సం॥ ఆగస్టు 18 వ తేదిన ప్రకటింపబడును. ఆంగ్ల దినపత్రికలన్నియు పదరు సొల్యూషనును ప్రకటింపప్రార్థన.
రక్షణార్థులకు, కాందిశీకులకు సాయము అవసరమైనంతకాలము యీపోటీ సాగింపబడుచుండును. కాని యీపోటీలో పాల్గొన నిష్టములేనివారు, యీదిగువ అడ్రసునకు, బహుమతులను, చందాలను పంపవలసినదిగా వినయపూర్వకముగా ప్రార్థించుచుంటిమి.

నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, ఇవాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఒక అపూర్వమగు పోటీ.
ఈ సదుద్యమమునకు తోడ్పడి, మంచి బహుమతులను పొందుడు.
యిక్కడను కత్తిరించగాని లేక తెల్లకాగితముమీదగాని పంపుకొనుడు.

Competition No 102. ఎంట్రీ ఫారము



పిల్లలకు
ఖాళీలు పూరించు పోటీ.
ఆఖరు తేదీ 15-8-42

పూరించు విధము:
1. అంకెలు, 1,2,3,4,5,6,7,8,9,0
2. ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.
3. ఖాళీగానున్న స్థలమును ఒకసంఖ్యతో నింపవలెను. ఆసంఖ్యకు యిరుప్రక్కల నున్న సంఖ్యలతో కలిపినచో మొత్తముపంఖ్య పది వరకు రావచ్చును, గాని ఆ వచ్చు సంఖ్య సరిసంఖ్యగా మాత్ర ముండవలెను.

అన్ని సరియైన సీల్డుసొల్యూషనుతో సరిపోవునట్లు సరియైన ఖాళీస్థలములో సరియైన అంకెను వేయగల సామాన్యపువిజ్ఞానము మీకు రూ. 10,000/-ల మొదటి బహుమతి సంపాదించును. 1, 2, 3, 4 తప్పుల ఎంట్రీలకు రూ. 10,000/-ల కన్‌సొలేషన్ ప్రైజులు యివ్వబడును.
పెనసలుతో పూర్తిచేసిన, లేక అసంపూర్తి ఎంట్రీలు ఆమోదింపబడవు. పోయిన, తప్పిపోయిన, లేక ఆలస్యమైన ఎంట్రీలకు యీసంస్థకి బాధ్యతలేదు గెల్వొందు పోటీదారుడు ఒక్క బహుమతిమాత్రమే పొందును. బహుమతుల మొత్తము దాదాపు వసూళ్లపై ఆధారపడియుండును. ఈసంస్థ యీవిషయములో ప్రకటించిన నిబంధనలకు పోటీదారుడు కట్టుబడియుండును.

ది నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, యివాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఈసంస్థ యీసందర్భములో నియమించిన మధ్యవర్తులకు, నిబంధనలకు బద్ధుడనై నేను యీ పోటీలో పాల్గొనుచుంటిని. యీసంస్థయొక్క తీర్మానమే న్యాయనిర్ణయబద్ధమైనది.
సంతకము_____
పూర్తి చిరునామా_____

ప్రవేశరుసుము
ఒక్క ఎంట్రీకి
ఒక్క రూపాయి.
రుసుము యం. ఒ. లేక, పోస్టల్ ఆర్డరు లేక ఆఫీషియల్ రసీదు నెంబరు.....
.....

ఈస్ట్-వైట్

అతిస్వల్పకాలములో
గుణము నొసగు ఒక గొప్ప
టానిక్



ఈక్రింద కనుబరచిన రోగాలను
అతిత్వరలో నిర్మూలించును

తలనొప్పి	బుద్ధిహీనత
నాడీవ్యాధి	మనోవ్యాధి
నరము నొప్పులు	అజీర్తి
మలబద్ధత	వాతరోగము

ఈస్ట్-వైట్ రోగాలను తగ్గకొలుగుగా రూపుమాపును. దీనిఫలమునకై గంటలకొలది నిరీక్షించుట అవసరము. కొన్నినిముషములలో మార్పును పొందగలరు. నొప్పి తెగ్గును! బలహీనత పోయి బలిష్టులగుదురు. మనోవ్యాధి మాయమగును! అశ్రద్ధత అంతమొందును! జీవించుటకు ఇచ్ఛగలుగును. మీరే పరీక్షించి చూడుడు.

నౌకాదళపు ఉద్యోగి యొకడు

ఈస్ట్-వైట్‌కు తన కృతజ్ఞతలు చూపుచున్నాడు. ఈ ఉత్తరము సమీనుండు, ఆరోగ్యదాయకమైన జీవనమునకు ఇది ఏర్పాటుగా తోడ్పడుచో చూడుడు.

రాయల్ నేవల్ బ్యారక్స్

అయ్యా,

మీ ఈస్ట్-వైట్ బిళ్లలు నాకు నూటికి నూరుపాళ్ళు ఫలము నిచ్చినదని తెలుపుటకు సంతసించుచు ఈ బిళ్లలకు నా కృతజ్ఞతలు చూపుచున్నాను. దీనిని ఇంతవరకు పరీక్షించువారు ఈ సంవత్సరము పరీక్షింతురని ఆశించుచున్నాను. ఈయౌషధము వారికి వరములు పటుత్వమును చేకూర్చి ఆరోగ్యకరమగునని నా నమ్మకము.

ఇట్లు,
(Sd.) S. S.

అన్ని అంగళ్లలోను, స్టోర్లలోను లభించును.

ఆర్వింగ్స్
ఈస్ట్ వైట్

సంభోగ రత్నావళి

కర్మనష్టము	స్త్రీసంగమం
భార్యవృద్ధి	నపుంసకత్వం
ఇంద్రియశుద్ధి	లిబిడో
రతిసమయము	లిబిడో
పైపూతలు	అనుభవ చికిత్సలు

ఇంకను అనేక చిత్రములు అనుభవయోగములు గల గ్రంథము 100 పేజీలు గలది.
వెల రు. 1-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.

రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కాచ్చేటినగరం (చిత్తూరుజిల్లా).

Rs. 5000 REWARD



దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాగులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముపలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిని.

గుణములేని కోడ్ డబ్బు వాపసుచేయుదును. గంటలో వీర్యమును పుట్టింపచు ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, పౌర్ణమిలం పెంకెడ్ క్రీము రు. 3 పిపా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

FRENCH ART PHOTOES
FREE.
TAKEN FROM REAL LIVES OF YOUNG GIRLS IN VERY CHARMING & REAL POSES
SAMPLES AGAINST 8/- POSTAGE STAMPS WITH CATALOGUE FREE.
THE WEEKLY SOCIAL REFORMER
P.O. SUBATHU. SIMLA.

స్థితప్రజ్ఞుడు కర్మవీరుడు గాంధిమహాత్ముడు

అధికారులు అతనిశరీరాన్ని వశంచేసికో వచ్చుగాని ఆత్మను బంధించలేరు

నిర్బంధమునందుండుగాంధి ఆదిశేషునివలె వెయ్యినాలుకలతో మాట్లాడుతాడు

మహాత్ముని నూతనోద్యమ పరిమితిపరిణామాల గురించి డాక్టరు పట్టాభి అభిప్రాయాలు

బందరు, జూలై 27:—

మహాత్మా గాంధిగారి నూతనోద్యమమును గూర్చి డాక్టు పట్టాభిసీతారామయ్యగారిని మా ప్రత్యేకవిలేఖరి సందర్శించి అడుగగా ఈ క్రింది సమాధానములు నిచ్చిరి.

ప్రశ్న:— గాంధిగారు సూచించిన "బహిరంగపు తిరుగుబాటు" (Open Rebellion) యొక్క పరిణాము మీమిటి

జవాబు:— తిరుగుబాటంటే అందరికీ తెలిసేవుంది. దానిని బహిరంగంగా యేదారి కూడ లేకుండా ఉద్ధేశింపకీయుట మే ప్రభుత్వపు సంస్థలను, కట్టుబాటుల చట్టాలనూ ఉల్లంఘించుటకు ధైర్యము జరిగిన గొప్ప కీర్తిపాయిలా కలదాను సహజంగా తలపెట్టబడి క్రమంగా హింసాపూరితమైనయుద్ధంగా మారింది. అట్లాగే హింసాపూరితంగా అగుపడ్డం గా రాజకీయ కుట్రలన్నీ మొన్నటి వరకూ జరుగుతూ వచ్చినవి. శాసనోల్లంఘనము కూడా బాహాటమైన తిరుగుబాటే గాని అయితే సమగ్రమైనదికాదు.

ప్ర:—అయితే పూర్వము జరిగిన శాసనోల్లంఘనములకు దీ కి భేదమేమిటి?

జ:—ఇదివరకు జరిగిన శాసనోల్లంఘనము నిన్నటి క్రోడీకరణయే యిది. పూర్తిగా అహింసా సిద్ధాంతములపైనే ఉద్యమము నడుపబడును.

ప్ర: 1921 సం॥లో వలె త్రివిధ పంచవిధ బహిష్కరణములుండునా?

జ: వుండును.

ప్ర: పౌర శాసనములు, సమ్మెలుకూడా వుండునా?

జ: వుండును.

ప్ర:—పికెటింగో?

జ:—అదనుచూచి పికిటింగు ప్రారంభింపబడును. నూటిగ్గాఅయిటం వారిగా చూచి పలసిన పనిలేదు. నీవు ఒకవ్యక్తితోగాని అధికారముతో గాని తిరగబడే టప్పుడు దాని యొక్క పరిణామము నీకు తెలుస్తుంది. నీ బుద్ధికితోచినట్లు, పెద్దవాళ్ళచక్కంతో విజయవేశంతోను నీవే కార్యకలాపాలను సాగిస్తావు.

జెయిలు నిబంధనలు

ప్ర:— ఇదివరకు ద్యమములలో జైలునిబంధనల కట్టుబాటులో నుండవలె ననెడి నియమము జైలు వెళ్లినవారందరి కుండెడిదిగదా? ఈతడవ కూడా అట్టి నియమాలుండునా?

జ:—ఈతడవ యిటువంటి నియమాలేమీ వుండవు. నిక్కచ్చిగా చెప్పాలంటే, బయటనున్న చట్టాలందే విధేయత లేనప్పుడు జైలు నిబంధనలకెందుకు కట్టుబడివుండాలి? అయితే వ్యక్తుల విచక్షణపై నాధారపడి వుంటుంది.

నిరాహార దీక్షలు

ప్ర:—జైలునిబంధనల నుల్లంఘించడమంటే నిరాహారదీక్షలకు కూడ ఖైదీలు పూనుకొనవచ్చునా?

జ:—నిరాహారదీక్ష లప్పుడప్పుడు అవసరమైతే కావచ్చును. గాని కవసరమై యేఖైదీయైనా నిరాహారదీక్షకు పూనుకొనినయెడల అది వారియొక్క పూర్తి స్వంతబాధ్యతపైనే చేయవలెను. అయితే నిరాహారదీక్షల చేసేవారిదివరకువలె బయటనుండి ప్రజల ప్రభుత్వమును తంతులద్వారా, మహాజర్ల ద్వారా, రాయబారాల ద్వారా ఒత్తిడిచేసే ఆందోళనపరుస్తారని యేమాత్రమూ యెంచకర్దు. ఈతడవ అటువంటి బయటి సహాయము వచ్చుట కవకాశము లేనేలేదు.

ప్ర:—అలా యిప్పుడు ఖైదీచచ్చేవరకూ నిరాహారదీక్ష వహించవలసిందేనా?

జ.—అవును. యెంతమందో మహామహులైన దేశభక్తులు చేసారు. చచ్చారుకూడానూ. యతీంద్రనాథ దాసు (పురదేశము) మాక్ స్వీనీ (విర్లండు) పూంగి విజియా (బర్మా) కిరంతా అలాటివారే.

భాంస తలచూపిన

ప్ర.— ఈ ఉద్యమంలో హింస చెలరేగిన యెడ గాంధి గారు దానికి బాధ్యతవహిస్తారా?

జ:—ఈ విషయమై గాంధిగారే స్పష్టంగా ఖండీకరించారు. దానినందరు మనసు చేయుచు. గాంధిగా లేమన్నారంటే "నా వుద్యమమువల్ల దెబ్బలాటలు, కలహాలు రావాలని నా దేమాత్రము యిష్టములేదు నేనా విషయమై తగినంత శ్రద్ధ తీసికొంటున్నాను. అప్పటికే హింస చెలరేగినయెడల దానికి నేనేమీ పూచీ వహించనూ అటువంటి పరిస్థితి లేర్పడు, అలాంటివి జరుగుటానికి వీల్లేదు"

(జులై 19-వ తేది హరిజను)

గాంధిని నిర్బంధిస్తే

ప్ర:—గాంధిగారిని బాహ్యప్రపంచముతో సంబంధము లేకుండా నిర్బంధించి, హరిజన పత్రికను ఆపివేసినయెడల గాంధిగారు వుద్యమాన్ని యెలా నడుపుతారు?

జ:—అయిన అన్న "బహిరంగపు తిరుగుబాటు" రెండు మాటలకే ప్రపంచమంతటి పత్రికలు అందులో ముఖ్యంగా అమెరికా, బ్రిటను పత్రికలు యెంత గగ్గోలు పడ్డవో వీరంతా చూస్తునే వున్నారు. ప్రచారము సంగతి గాంధిగారికే వదలండి. ఆ కథ యొక్క మజా ఆ శాస్త్రముయొక్క కిటుకులు గాంధిగారికే తెలుసు. బంధింపబడ్డ గాంధిగారు స్వేచ్ఛలోనున్న గాంధి కంటె ప్రబలంగా వుంటాడు. మౌనముద్ర వహించిన గాంధి ఆదిశేషునివలె వెయ్యి నాలుకలతో మాట్లాడుతారు. నిర్బంధము లేనప్పుడు ఒకనాలుకతోనే మాట్లాడుతారాయన. ఆ యన నిరాహారదీక్ష పూనాపంటే ప్రపంచమంతా కల్లోల పవనలసిందే అలా మే భూకంపము చేయలేదు, చేయజాలదు. లేకపోతే గాంధిగారి ధర్మాలను గూర్చి ప్రపంచకాని కెంతకంత శ్రద్ధాకర్షణలు! యెందుకంటే ఆయనమూర్తిలేక స్వేచ్ఛాజీవియై జంఝామారుతమువలె సంచరించుతాడు. ఆ జోరుకు పూర్వ సభ్యమి సామ్రాజ్యాలన్నీ వాటి కబ్బిమాలైన నాజీజము, ఫాసిజము, ఇంపీరియలిజము, వ్యాపారతత్వము పరిశ్రమల తత్వము ఘ్యాసలిజములతో కూడకట్టి వేళ్లతో సహా కదలిపోతున్నయి.

దేశంలో ఆదరణ

ప్ర:—ఈ సారి ఈ ఉద్యమానికి దేశము బాగా కోపాదమిస్తుందని మీ విశ్వాసమా?

జ:—నా నమ్మకము, విశ్వాసము అదుంచు. ముందు అమెరికా బ్రిటను దేశాలు గజగజలాడిపోతున్నయి. తలచుకుంటే వారు గాంధిగారిని ఈ గోపీపాటి రాయుడిని, బక్కచిక్కిన 73 యేండ్లవృద్ధు నూరుపౌనుల బరువైనా లేని బడుగుని, ఇంగ్లాండు వాకిలీలేని పకీరుని, ఇది నాది అనేదిలేని నిత్యప్రజ్ఞని, కర్మవీరుడిని, పురుగేరేసినట్లు యేరిపారేయవచ్చు.

ప్ర:—అయితే యెందుకింత బెదురుతారు?

జ:—ఇరవైమైళ్ళేండ్లక్రితము గాంధినిగూర్చి గిల్ బర్టుగ్రే, అనే ఆంగ్లేయ రాజకీయ వేత్త యేమన్నాడో వినండి.

"ప్రపంచంలో దూషణ భూషణాలకాశించని, కష్టసుఖాలకు లక్ష్యంచేయని, తాను యేదిన్యాయమని నమ్మితే అదిచేసే ధీరే గాంధితో వ్యవహారములు జరిపేటప్పుడు జాగ్రత్తగా వుండండి. అతను అపాయకరమైన వేధించేవిరోధి. అతని శరీరాన్ని యీ నెప్పుడు వశము చేసుకోవచ్చును గాని ఆయనఆత్మను మాత్రము మీరు బంధించలేరు.

రా॥ బా॥ టి. జాలయ్య శ్రేష్ఠిగారు

గుంటూరు, జూలై 23:—

గుంటూరు మ్యునిసిపలు ఛైయర్మన్ రావుబహదూరు తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారిని యీనెల 21 వ తేదీని గుంటూరు స్థానిక సంఘాలవారు ఆంధ్రవిశ్వవిద్యాలయము సెనేటు సభ్యునిగా యెన్నుకొన్నారు. జాలయ్యగారు యీనెల 21 వ తేదీనుంచి మూడేళ్లవరకును సెనెటులో సభ్యుడుగా వుంటారు - అని రిజిస్ట్రారు ప్రకటించుచున్నారు.

గుంటూరు, జూలై 26:—

ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఒకస్థానము ఖాళీగా వుండుటవలన విశాఖపట్టణం జిల్లాబోర్డువారు సాలుకు 8400 రూపాయలను యిస్తున్నారు. 1942-43 సంవత్సరమునకు ఓరు 8400 రూపాయలను యిచ్చుటకు శాంక్షను చేశారు. కృషుధాన్యలవరు బోర్డువారికి వందనములను తెలిపారు - అని రిజిస్ట్రారు ప్రకటించుచున్నారు.

బరిస్సాలోని ఆంధ్రుల అవసరములు

ఆంధ్రరాష్ట్ర వాంఛితమును బలపరచుట

గంజాం - కోరాపుట్టి ఆంధ్రమహాసభ తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జులై 27:—

గంజాం-కోరాపుట్టి ప్రథమ ఆంధ్రమహాసభ తరిగి 26 వ తేగీని సమావేశమైనపుడు అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను యీక్రింది తీర్మానములు గావించెను. ప్రథమములో అధ్యక్షునిఉపన్యాసమై రావూరు హేజు ఉల్లియు, వి. బి. రామలింగంగారు, వి. వి. జోగయ్య పంతులుగారు, రా॥ రా॥ యన్. రామమూర్తి నాయుడుగారు, రా॥ రా॥ జి. వి. రామమూర్తి పంతులుగారు, లాల్, వి. రమణయ్యపంతులుగారు, పుల్లెల త్యాగమసుందరరావుగారు చనిపోయినందుకు విచారము వెల్పుచు వారు ఆంధ్రులకు జేసిన సేవను కొనియాడుచు తీర్మానించిరి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము

"ఆంధ్రులు యిప్పటికి ముప్పదిసంవత్సరములనుండియు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకై కృషిచేయుచుండి ఆత్మాహుతి సఫలమగుటకై మద్రాసు రాష్ట్రములోని తెలుగు మండలములు పరిశేషమగుటకు అభిప్రాయపడుచున్నారు. మద్రాసు నుండి బరిస్సా రాష్ట్రమునకు అన్యాయముగ మార్చబడిన తెలుగుప్రదేశములను తిరిగి క్రొత్త ఆంధ్రరాష్ట్రమునకు మార్చవలెననియు ఈ సభవారు తమ దృఢాభిప్రాయమును దెల్పుచున్నారు" అను తీర్మానమును వి. కె. వి. రాజు గారు రూపపాదింపగా, గండికోట సత్యనారాయణమూర్తిగారు బలపరచిరి. ఏకగ్రీవముగ నామోదింపబడెను.

బరిస్సాలోని ఆంధ్రుల కష్టములు

ఇరుకాలంలో పుట్టి పెరిగిన ఆంధ్రులను ఆంధ్రులు కానని ఋజువుచేసుకోటానికి డామిసైలు సర్టిఫికేట్లు కావలెనని కోరటం ఆక్షేపణీయమని యెంచుచు బరిస్సా ప్రభుత్వం వారు ఆ నిర్బంధం తొలగించవలెననియు, బరిస్సా రాష్ట్రంలోకి యితర రాష్ట్రాలవారు రకండా అవసరమైతే యితర రక్షణోపాయములను ప్రవేశపెట్టుకొనవచ్చుననియు ఒక తీర్మానము జేసిరి.

తెలుగు ఉపాధ్యాయులు ఒరియా పరీక్ష గావలెనని విద్యాశాఖవారు చేసిన నిబంధన లను రద్దుచేయవలెనని మరియొక తీర్మానమున గోరిరి.

గంజాంలోను కోరాపుటులోను వోటర్ల లిస్టులను, యితర ప్రభుత్వ ప్రకటనలను ఒరియాలో మాత్రం ప్రకటించుటను అధిక్షేపిస్తూ, తెలుగులో గూడా ప్రచురించవలెనని కోరిరి.

తెలుగుజనసంఖ్య యెక్కువగా నున్న తావులందు తెలుగు పాఠశాలలను తెలుగు ఉపాధ్యాయులతో నేర్పాటు జేయవలసిన అవసరము నీ సభవారు ప్రభుత్వమునకు తెలియజేసిరి. బరిస్సా రాష్ట్రములో గంజాం కోరాపుటు జిల్లాల నేకంజేయకపూర్వం తెలుగు, ఒరియా ఉపాధ్యాయులకుగల దామాషా యేవిధంగా ఉండేదో అదేవిధంగా ఉండేటట్లు చూడవలెననియు నొక తీర్మానమున గోరిరి.

గంజాం కోరాపుటుజిల్లాలలోనే యుద్యోగములకై నా నెవరికైనా నియమించేటప్పుడు తెలుగు బాగా తెలిసిన వారినే నియమించవలెనని ప్రభుత్వంవారినీ సభవారు కోరిరి.

పాఠశాలలలో అనేకభాషలు మాతృభాషగానుండే విద్యార్థులున్నపుడు ఎవరి మాతృభాషలో వారికి చదువు నేర్పునే ర్పాటు జేయవలెనని బరిస్సాప్రభుత్వంవారి నీసభవారు కోరిరి.

బరంపురం గవర్నమెంటు బాలికాపాఠశాలలో చిన్నతరగతులను, తెలుగు ప్రైయింగ్లాసులను తిరిగి ప్రారంభించవలసిన అవసరముగలదని ప్రభుత్వమువారిని యీసభవారు కోరిరి.

రసిష్టా కాలేజిలో విశ్వవిద్యాలయ పరీక్షకు జదువు తెలుగు విద్యార్థులు తెలుగు జదువుకొనుటకు దగిన వసతులను జేయవలెనని బరిస్సా ప్రభుత్వమును గోరుచు యీ సభవారు తీర్మానించిరి.

ఆంధ్ర మహామండలి

గంజాం కోరాపుటు ఆంధ్రులందరును, గంజాం కోరాపుటు ఆంధ్రమహామండలిలో సభ్యత్వసంఖ్యాకులుగ జేరి యీ రెండు మండలములను సంబంధించిన ఆంధ్రుల ఉద్యమమునురించి జయప్రదముగ ఫలవంతముగ పోరాడుటకు దగిన బలమును సమకూర్చవలెనని యీసభవారు కోరుచు, ఈ మండలములలోని ఆంధ్రులకష్టములను ప్రభుత్వమునకు తెలిపించుటకై గవర్నరు వద్దకును, బరిస్సా మంత్రివర్గమునకు పోరాటము ఘోరముగా జరుగుచున్నది. పరోనెజు వాయవ్యదిక్కున సోవియటు సైనికులు స్థిరపడియున్నారు.

సోవియటు సేనలు

40 మైళ్ళు ముందుకు వెళ్ళెను

మాస్కో, జూలై 28.—

జనరల్ వాన్ బెక్ ఎడమ పార్శ్వమున రష్యావారు గావించిన పోటు ఫలితముగా సోవియటు సేనలు పరోనెజ్ నైరృతిని 40 మైళ్ల దూరముననున్న నిజన్ డియవిట్టు కున్నవద్దకు చేరిరి. సోవియటు సైన్యములు స్టారీ ఆస్కోలు నైపు నెట్టుకొని పోవుచున్నారు.

లెనిన్‌గ్రాడ్ రంగము

మాస్కో, జూలై 28.—

సోవియటు అధికారులీక్రింది విధముగా ప్రకటనగా వించుచున్నారు. లెనిన్‌గ్రాడ్ రంగమున స్థానికముగా యుద్ధము జరిగెను. ఫిరంగియుద్ధములుగూడ జరిగెను. జర్మనీవారి ఆక్రమణక్రింద నున్న దేశములనుండి జర్మను సైనికాధికారులు త్వరత్వరగా క్రొత్తసేనలు తెప్పించుచున్నారు. ప్యారిసునుండియు, లాహోర్ నుండియు 305 వ డివిజను, 336 డివిజను, 25వ టాంకు డివిజను, మరికొన్నదళములు వచ్చినట్లు యిటీవల నిశ్చయముగా తెలిసెను. సైనికులతో నిండిన ఒడ్డెలు స్ట్రాంసునుండి రష్యా రంగమునకు వచ్చుచుండగా పోలెండు దేశభక్తులు నడుపు బానిని ధ్వంసము చేసిరి. రయిలులో ప్రయాణము చేయుచున్న కొన్ని వందల సైనికులు మరణించిరి.

మదరాసు హైకోర్టు

(11)

పాతభవనములకు మార్చబడును

మదరాసు, జులై 26:—

మదరాసు హైకోర్టు మాంబళము నుండి తిరిగి జార్జిటౌనులో స్వస్థానమునకు సెప్టెంబరు 15 వ తేదీనుండి మార్చుటకు హైకోర్టు అధికారులు ఏర్పాటు చేయుచున్నారు. ఈ మార్పుకొరకు తగు ఏర్పాటులు చేయు సెప్టెంబరు 3 నుండి కోర్టు పదిరోజులు సెలవొసంగబడును.

ప్లీడరు సనదు రద్దుచేశారు

వృత్తిలో దుర్నడత

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ కృష్ణస్వామయ్యంగార్)

చెన్నపురి, జులై 27:—

నర్సాపురం ప్లీడరు ఒకరు వృత్తిలో దుర్నడత మూపెనని లీగల్ ప్రాక్టీసువర్గ కోర్టు కింద న్యాయమూర్తులు సనదును రద్దు చేసిరి.

కేసు వివరములు

కేసు వివరము లిం:—17-3-1941, 6-3-1942 తేదీలమధ్య, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ప్రాక్టీసు చేయుచున్న ప్లీడరు శ్రీ అత్తోట కీర్తి రాఘవరావు అనబడు వాడు నిసీమగనుండి ధాన్యం అమ్మకం సందర్భమున రూ 51/- మొత్తమును కోర్టులో కట్టలేదని అభియోగము తేబడెను. ఇంకా కొంత ముద్రము వసూలు కావలసియుండెననియు, అది వసూలైన పిమ్మట కోర్టులో మొత్తమును కట్టదలచెనని యు, అతనికి దురుద్దేశ్యములేదనియు, 32 ఏండ్లుగ అతడు ప్రాక్టీసుగలదనియు, గతచర్యకు విచారపడుచూ ఇకముందు అతడు ప్రాక్టీసు చేయదలచుకొన లేదనియు ప్లీడరు తరపు వాదము.

న్యాయమూర్తులు అతడు వృత్తిలో దుర్నడతమూపెనని వృత్తిలోనుండుట కనర్హుడని సనదును రద్దుచేయుచు ఉత్తర్వుల నిచ్చిరి శ్రీ కస్తూరి శేషగిరిరావు ప్లీడరు తరపున వాదించిరి.

క్రొత్త అడ్వొకేట్లు

మద్రాసు, జూలై 27:—

ప్రధానన్యాయమూర్తి, న్యా॥ కృష్ణస్వామయ్యంగార్, న్యా॥ బెల్ గార్ల ఎదుట నేడు శ్రీయుతులు వి. సుబ్రహ్మణ్యం, టి. ఎం. సుబ్రహ్మణ్యం, కూచిభొట్ల గోపాలకృష్ణమూర్తిగారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి.

రాకపోకలు

మదరాసు, జూలై 27.—

సి. రాజగోపాలాచారిగారు నిన్న ఉదయం వార్ధాపోయిరి.

కిష్టయ్య హార్వీ గారు బెజవాడకు, డి. బ., ఎస్. రత్నసభాపతిమదల్యారుగారు కోయంబత్తూరికి నిన్నరాత్రిపోయిరి. ఎల్. బి. గేసను గారు పోలీసు ఐ. జి. నిన్న ఉదయం వచ్చిరి.

రష్యా యుద్ధము

(1 వ పేజి తరువాయి)

సోవియటు సేనలు

40 మైళ్ళు ముందుకు వెళ్ళెను

మాస్కో, జూలై 28.—

జనరల్ వాన్ బెక్ ఎడమ పార్శ్వమున రష్యావారు గావించిన పోటు ఫలితముగా సోవియటు సేనలు పరోనెజ్ నైరృతిని 40 మైళ్ల దూరముననున్న నిజన్ డియవిట్టు కున్నవద్దకు చేరిరి. సోవియటు సైన్యములు స్టారీ ఆస్కోలు నైపు నెట్టుకొని పోవుచున్నారు.

లెనిన్‌గ్రాడ్ రంగము

మాస్కో, జూలై 28.—

సోవియటు అధికారులీక్రింది విధముగా ప్రకటనగా వించుచున్నారు. లెనిన్‌గ్రాడ్ రంగమున స్థానికముగా యుద్ధము జరిగెను. ఫిరంగియుద్ధములుగూడ జరిగెను. జర్మనీవారి ఆక్రమణక్రింద నున్న దేశములనుండి జర్మను సైనికాధికారులు త్వరత్వరగా క్రొత్తసేనలు తెప్పించుచున్నారు. ప్యారిసునుండియు, లాహోర్ నుండియు 305 వ డివిజను, 336 డివిజను, 25వ టాంకు డివిజను, మరికొన్నదళములు వచ్చినట్లు యిటీవల నిశ్చయముగా తెలిసెను. సైనికులతో నిండిన ఒడ్డెలు స్ట్రాంసునుండి రష్యా రంగమునకు వచ్చుచుండగా పోలెండు దేశభక్తులు నడుపు బానిని ధ్వంసము చేసిరి. రయిలులో ప్రయాణము చేయుచున్న కొన్ని వందల సైనికులు మరణించిరి.

వడ్డకును యీ సభాధ్యక్షుని నాయకత్వమున నొక రాయబారము వెడలుటకు గంజాం కోరాపుటు ఆంధ్రమండలి స్థాయిసంఘము వారు యేర్పాటు కియవలెననియు తీర్మానింపబడెను.

ఈజిప్టు యుద్ధము

మరల బ్రిటిషు సంరంభం

ఈజిప్టుకు క్రొత్త బ్రిటిషుసైన్యముల రాక

అమెరికా యుద్ధసామగ్రి కూడా అధికముగ వచ్చింది

రోం, జూలై 27:—

ఇటాలియను వార్తాసంఘ మిట్లు తెలుపుచున్నది:—

"గతవారము మధ్యప్రాచ్యములోని ఇతరప్రాంతములనుండి బ్రిటిషువారు ఈజిప్టుకు క్రొత్తసైన్యములను తీసికొనివచ్చిరి. అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి చాలాయుద్ధసామగ్రి ఈజిప్టుచేరినది."

కైరో, జూలై 27:—

నరు, పద్ర, శరీరారములు ఈజిప్టులో యుద్ధము ప్రారంభించియుండెను. అలామీన్ ప్రాంత ఉత్తరభాగమున ఆదివారం రాత్రి బ్రిటిషుసేనలు మరల యుద్ధము ప్రారంభించినకొంతమారము ముందుకుపోయెను పోమవారంనాడు గూడ యుద్ధము కొనసాగెను కొంతమంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరి. వివరములింకను తెలియుట లేదు.

టోబ్రూకువై భీషణమగు దాడి

బ్రిటిషుపత్రికటనలో ఇట్లు కలదు:—

"అలామీన్ ప్రాంత యుద్ధరంగములో గాలి మరమరములు ఎక్కువగానుండి మబ్బుచాలా క్రిందుగా నుండుటవల్ల బ్రిటిషువిమానములు ఘనిచేసుటకు కొన్నవ అవకాశము కలుగలేదు.

అల్జెగ్రాండ్రియాను సమీపించిన ఒక శత్రువిమానమును మా ఫైటరు విమానములు సముద్రములోనికి కూల్చివేసినవి. సిడిబరానీదగ్గర నున్న జర్మనుబోట్లకు మరల ఆదివారము రాత్రి బాంబు ప్రహారములు తప్పలేదు.

నిన్నటి విమానదాడులన్నిటిలోను చెప్పకొనదగ్గది టోబ్రూకుపైన అమెరికను విమానములు జరిపినదాడి. ఈ విమానములు 4 ఇంజన్ల బాంబర్లు. ఇటాలియను నౌకాదళముపైన జరిగిన ఘోరమగు విమానదాడిలో దీనిని నిస్సందేహముగా పోల్చవచ్చును. రేవు ప్రదేశములో ఒక పెద్దబాంబు నిలువ రసులబడి బయలుదేరిన పంటలు రెండుగంటలకు పరింతగ మండుచుండెను. ఇంత పెద్దమంట లను అమెరికను విమానికులు ముందెన్నడును చూచి యుండలేదట. వారిలో నొకడు పెట్రోలును పారించు గొట్టములమీద సరిగా సగటుగా 9 బాంబులు పడవేసెను. ఒక శత్రువాహకము మాడిగా కాలుతూనిలిచింది."

శత్రువిమానము

ఒక జర్మనుసైనికుడు తన దళములో 37 టాంకులుండెననియు 120 మంది సైనికులుండిరనియు ఇప్పుడు 8 టాంకులు మాత్రమే మిగిలినవనియు, ఇప్పుడు క్రొత్తగా కొంతమంది సైనికులువచ్చి చేరినను సైనికులసంఖ్య అరవై కన్న హెచ్చులేదనియు చెప్పెను: దీనినుబట్టి శత్రువుకు ఎంత నష్టము కలుగుచున్నదో ఊహించవచ్చును.

శత్రుసైనికుడు బ్రిటిషుపక్షము చేరుట

ఈ సైనికుడు బ్రిటిషు సీరలున్న చోటికి వచ్చి లొంగిపోయెను. జర్మను శిబిరములలో తాము అనుభవించుచున్న కష్టముల నెరిగించుచు నిరంతర బ్రిటిషు విమానదాడుల వల్ల పగలురాత్రులనుండి నిద్రలేనునది ఎరుగము అని తెల్పెను. అవకాశము చిక్కగానే బ్రిటిషు సేనలున్న స్థలమునకు వచ్చుటకు మరికొందరు జర్మనులు కాచుకొనియున్నట్లు ఇతనివల్ల తెలిసినది.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

పపంచములో 8 వ చిత్రము అద్భుత పరిశోధనయనగా మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనుండు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫ్యాన్సీ గాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము. ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A.Pt.M.) P. B. No. 232, LAHORE. 1 (2-94)

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలన గాని, నరములబలహీనతవలన గాని గొంతునవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5 పోస్టేజి అ. 9.

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 16, టేలర్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు.

ప్రశస్తమైనవి ప్రత్యక్షఫలము
ఆయుర్వేదౌషధములు
ఏచోట లభించును?
ఆర్యరసాయనశాలముక్తాల

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.